


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించగలరు

సెల్ : 9182 474 575

www.rajamudranews.com

అక్షర **రాజముద్ర**

ప్రతి అక్షరం - ప్రజల కోసం · తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAMUDHRA · RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | సోమవారం | 11.05.2026 | సంపుటి: 3 | సంచిక: 99 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | MONDAY | 11.05.2026 | VOLUME : 3 | ISSUE : 99 | PAGES: 8 | COST: 2/- |


**విలేకరులు కావలెను**

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575

# రాష్ట్రాల అభివృద్ధే దేశ ప్రగతికి పునాది..



- తెలంగాణ వికసిస్తే దేశం మరింత బలపడుతుంది..
- ప్రధాని నరేంద్ర మోదీ
- హెచ్ఐసీసీ వేదికగా పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రేవంత్ రెడ్డిపై గుజరాత్ నిధుల అంశంలో ప్రధాని చమత్కారం
- సైబరాబాద్ దేశ అభివృద్ధికి కీలక శక్తి అంటూ ప్రశంసలు
- రైల్వేలు, జాతీయ రహదారులు, టెక్స్‌టైల్ రంగాలకు కేంద్రం భారీ ప్రాధాన్యం
- హైదరాబాద్ పర్యటనలో అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం.. రేవంత్‌పై ప్రధాని సరదా వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే 10(రాజముద్ర న్యూస్):** "రాష్ట్రాలు అభివృద్ధి చెందకుండా దేశం అభివృద్ధి చెందదు.. తెలంగాణ వికసిస్తే భారతదేశం మరింత బలపడుతుంది" అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వ కట్టుబాటును స్పష్టం చేశారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు వచ్చిన ప్రధాని.. హైదరాబాద్ హైటెక్‌సిటీలోని హెచ్ఐసీసీ వేదికగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

సభలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిపై ప్రధాని చేసిన సరదా వ్యాఖ్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. "గత పదేళ్లుగా గుజరాత్‌కే ఎక్కువ నిధులు ఇచ్చారని రేవంత్ రెడ్డి అంటున్నారు.. అయితే గుజరాత్‌కు ఎంత ఇచ్చామో చెప్పాలని నేనే ఇప్పుడు రేవంత్ రెడ్డిని అడుగుతున్నా" అంటూ మోదీ చమత్కరించడంతో సభలో నవ్వులు వెల్లువెత్తాయి. రాజకీయ హాస్యంతో పాటు అభివృద్ధి సందేశాన్ని కలిపిన ప్రధాని వ్యాఖ్యలు సభలో చర్చనీయాంశమయ్యాయి.

సైబరాబాద్ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాని కొనియాడారు. ఐటీ, సైబర్ టెక్నాలజీ, విద్యుత్, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో హైదరాబాద్ ప్రపంచ స్థాయి గుర్తింపు పొందుతోందని పేర్కొన్నారు. అనేక భారీ ప్రాజెక్టులకు కేంద్రంగా హైదరాబాద్ ఎదుగుతోందని, ఇది తెలంగాణను దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకంగా నిలబెడుతుందని తెలిపారు.

వరంగల్‌లో ప్రారంభించిన పీఎం మిత్ర పార్క్ టెక్స్‌టైల్ రంగంలో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు భారత

మిగతా 2వ పేజీలో..

## పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇళ్లకు ప్రధాని మోదీ..

02







## తెలంగాణ అభివృద్ధిపై చర్చిద్దాం రెండు గంటలివ్వండి..

- ప్రధానమంత్రి మోడీకి సీఎం విజ్ఞప్తి
- వికసిత్ భారత్ లక్ష్యంలో తెలంగాణ భాగస్వామ్యం అవుతోంది
- జాతీయ ప్రాధాన్యత ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వండి
- తెలంగాణకు నిధులిచ్చి పెద్ద మనస్సు చాటండి

02



## రాష్ట్రాల అభివృద్ధిపై వివక్ష చూపం

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- ఎన్నికల వరకే రాజకీయాలు చేస్తాం
- త్వరలోనే రీజనల్ రింగ్ రోడ్ పనులు ప్రారంభం

02

# తెలంగాణలో ఈసారి వచ్చేది బీజేపీనే

- భారీ మెజార్టీతో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కుటుంబ రాజకీయాలతో ప్రజలు విసిగిపోయారు
- పశ్చిమ బెంగాల్ చారిత్రక విజయం ఇక్కడ కూడా కనిపిస్తోంది.
- కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు 'ఎంఎంసీ'గా మారింది..
- ప్రధాని మోదీ
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో బీజేపీ భారీ బహిరంగ సభ

**హైదరాబాద్, మే 10(రాజముద్ర న్యూస్):** తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీతో అధికారంలోకి రావడం ఖాయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన బీజేపీ భారీ బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన.. రాష్ట్రంలో తదుపరి ప్రభుత్వం బీజేపీదేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని, కుటుంబ రాజకీయాలతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని, అందుకే రాష్ట్రంలో మార్పు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.

మిగతా 2వ పేజీలో..



## తెలంగాణ అభివృద్ధికి రూ. 12 లక్షల కోట్లు ఇచ్చాం

02



## తెలంగాణలో భూముల రిజిస్ట్రేషన్ల రష్..

- మార్కెట్ విలువల పెంపుతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఫుల్ బిజీ
- మే 26 నుంచి కొత్త రేట్లు అమలు చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు
- 20 శాతం నుంచి 100 శాతం వరకు స్థిరాస్తుల విలువల పెంపు అవకాశం
- పాత ధరలకే రిజిస్ట్రేషన్ల కోసం ప్రజలు, బిల్డర్ల భారీ క్యూ
- 15 కీలక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పనివేళలు ప్రకటించిన ప్రభుత్వం
- రద్దీ కొనసాగితే మరింత సమయం పెంచేందుకు సిద్ధమని మంత్రి పొంగులేటి స్పష్టం

**హైదరాబాద్, మే 10(రాజముద్ర న్యూస్):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా స్థిరాస్తుల మార్కెట్ విలువలను పెంచాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడంతో రిజిస్ట్రేషన్ల శాఖలో అనూహ్య రద్దీ నెలకొంది. దాదాపు నాలుగేళ్ల తర్వాత భూముల విలువలను 20 శాతం నుంచి 100 శాతం వరకు పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించడంతో మే 26 నుంచి కొత్త ధరలు అమల్లోకి వచ్చే అవకాశముంది. దీంతో పాత ధరలకే తమ రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవాలని సామాన్యులు, పెట్టుబడిదారులు, బిల్డర్లు పెద్ద ఎత్తున సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు తరలివస్తున్నారు.

ఈ భారీ రద్దీని దృష్టిలో పెట్టుకుని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈ నెల 12 నుంచి 15 వరకు

మిగతా 3వ పేజీలో..



## ఈ ఏడాది యథావిధిగా ఇంటర్ అడ్మిషన్లు...

- పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్ విలీనంపై సమీక్షించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- భాగస్వాములతో విస్తృత సంప్రదింపులు.. శాసనసభలో చర్చ తర్వాతే నిర్ణయం

3

# మచ్చలేని జీవితం నాది..

- మోదీ పర్యటన సమయంలో అప్రతిష్ట పాలు చేసే రాజకీయ కుట్ర..
- బండి సంజయ్ ఎమోషనల్ ట్వీట్
- కుమారుడిపై వస్తున్న ఆరోపణలపై సంజయ్ స్పందన
- తన ప్రతిష్టను దెబ్బతీసే రాజకీయ కుట్రగా పేర్కొన్న బండి
- న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందంటూ ట్వీట్

3





## జూన్ 2లోపు ఉద్యమకారుల హామీలు అమలు చేయాలి

- హామీలు అమలు చేయకపోతే ఉద్యమకారులతో కలిసి ఆందోళన: కవిత

3

# బండి భగీరథపై చర్యలు తీసుకోవాలి

- డీజీపీ కార్యాలయం ముట్టడించిన బీఆర్ఎస్‌వీ ఆందోళన
- పోక్సో కేసులో వెంటనే చర్యలు తీసుకోవాలని గెల్లు శ్రీనివాస్ డిమాండ్
- బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందన్న బీఆర్ఎస్‌వీ




**హైదరాబాద్, మే 10(రాజముద్ర న్యూస్):** మైనర్ బాలికపై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటూ పోక్సో కేసులో నిందితుడిగా ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్‌వీ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లోని

మిగతా 3వ పేజీలో..



## కావాలనే నా పేరు వాడుకుంటున్నారు

- సైబర్ క్రైమ్ పోలీసులకు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఫిర్యాదు

3

## అమెరికాలో తెలంగాణ టెక్కీ మృతి

- గద్వాల వాసి సునీల్ కుమార్ గుండెపోటుతో కన్నుమూత
- ఫ్లోరిడాలో ఇంటి ఆవరణలోనే కుప్పకూలిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

3



# తెలంగాణలో ఈసారి వచ్చేది బీజేపీనే

**మొదటిపేజీ తరువాయి**

పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ ప్రధాని తన ప్రసంగాన్ని ప్రారంభించారు. బెంగాల్‌లో తొలిసారి బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయడం దేశ రాజకీయాల్లో చారిత్రక మలుపని పేర్కొన్నారు. ఆ విజయోత్సాహం తెలంగాణలో కూడా స్పష్టంగా కనిపిస్తోందని, ప్రతి బీజేపీ కార్యకర్తలో కొత్త ఉత్సాహం నెలకొందని అన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీపై ప్రజల విశ్వాసం పెరుగుతోందని, అభివృద్ధి మరియు సుపరిపాలనకు ప్రజలు మద్దతు ఇస్తున్నారని తెలిపారు.

బెంగాల్‌లో కేవలం ఒక పార్టీ గెలుపు మాత్రమే జరగలేదని, ప్రజలు బానిసత్వ రాజకీయాలను తిరస్కరించారని మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన.. అవినీతి, కుటుంబ పాలన, రాజ్యాంగ సంస్థల బలహీనతకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు.

తృణమూల్ కాంగ్రెస్ కూడా అదే రాజకీయ సంస్కృతిని అనుసరించిందని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో ఇప్పుడు కుటుంబ పాలనకు బదులుగా విశ్వాసపూర్వక పాలన వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని అన్నారు.

అసోంలో బీజేపీ హ్యాట్రిక్, పుదుచ్చేరిలో ఎన్డీఏ విజయాలను ప్రస్తావిస్తూ.. తెలంగాణలో కూడా అదే మార్పు సంభవిస్తుందని ప్రధాని తెలిపారు. "ఈసారి తెలంగాణలో కూడా బీజేపీ ప్రభుత్వమే" అనే భావన ప్రజల్లో బలపడుతోందని అన్నారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా బీజేపీకి కేవలం ఇద్దరు ఎంపీలు ఉన్న సమయంలో తెలంగాణ ఒక ఎంపీని అందించిందని గుర్తు చేశారు. ఇప్పుడు తెలంగాణ ఎంపీలలో దాదాపు సగం మంది బీజేపీ వారేనని పేర్కొంటూ.. రాష్ట్ర ప్రజలు, కార్యకర్తలపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు.

కాంగ్రెస్ పార్టీపై మరింత దాడి చేసిన ప్రధాని.. ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం, తర్వాత వాటిని విస్మరించడం కాంగ్రెస్‌కు అలవాటైందని విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో ఇదే నమూనా కనిపించిందని, తెలంగాణలోనూ ప్రజలు ఇదే అనుభవిస్తున్నారని అన్నారు. దేశంలో మావోయిస్టు ప్రభావం క్షీణిస్తున్నా.. వారిని కాపాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

తెలంగాణ అభివృద్ధికి బీజేపీ పూర్తిగా కట్టుబడి ఉందని ప్రధాని పునరుద్ఘాటించారు. అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యానికి అనుగుణంగా తెలంగాణ, హైదరాబాద్ మరింత ముందుకు సాగేందుకు కేంద్రం వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను తీసుకొస్తోందని చెప్పారు. సభలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ఎంపీ కె. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. సభా వేదికపై ప్రధాని మోదీ డప్పు కొట్టి కార్యకర్తల్లో ఉత్సాహం నింపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది..

# 'నా మీద కుట్రలు పన్ని ఏదో చేయాలని చూస్తున్నారు'..

- **మోదీ సభలో భావోద్వేగానికి గురైన బండి సంజయ్**
- **తనపై, కుటుంబంపై జరుగుతున్న దుష్ప్రచారంపై కంటతడి**
- **రాజకీయంగా ఎదుర్కోలేక కుట్రలు చేస్తున్నారంటూ ఆవేదన**

**హైదరాబాద్, మే 10:**

"నా మీద కుట్రలు పన్ని ఏదో చేయాలని చూస్తున్నారు.. రాజకీయంగా ఎదుర్కోలేక దుష్ప్రచారం చేస్తున్నారు" అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రసంగించిన బండి సంజయ్.. గత కొన్ని రోజులుగా తనపై, తన కుటుంబంపై వస్తున్న ఆరోపణలు, విమర్శలపై స్పందిస్తూ వేదికపైనే కంటతడి పెట్టారు.

తనను రాజకీయంగా అణిచివేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించిన బండి సంజయ్.. తాను ఎప్పటికీ పార్టీకి మచ్చ తీసుకువచ్చేలా వ్యవహరించనని స్పష్టం చేశారు. కావాలనే కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, వ్యక్తిగతంగా, రాజకీయంగా దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై జరుగుతున్న ప్రచారాన్ని చూసి బాధ కలుగుతోందని పేర్కొన్నారు. సనాతన ధర్మం కోసం తాము కట్టుబడి పని చేస్తున్నామని చెప్పిన ఆయన.. ధర్మాన్ని అవమానిస్తే సహించబోమని హెచ్చరించారు. "జై శ్రీరాం అంటే కడుపు నిండుతుందా?" అంటూ విమర్శించే వారికి పరోక్షంగా కౌంటర్ ఇస్తూ.. అదే నినాదం తమలో పోరాటస్ఫూర్తిని నింపిందని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో 'జై శ్రీరాం' నినాదంతో బీజేపీ విజయం సాధించిందని, తెలంగాణలోనూ అదే స్ఫూర్తితో కాషాయ జెండా ఎగురవేస్తామని ప్రకటించారు.

జై శ్రీరాం నినాదానికే కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారని వ్యాఖ్యానించిన బండి సంజయ్.. తాను భయపడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. "నేను ఫామ్‌హౌస్‌లోని ఎలుకను కాదు" అంటూ రాజకీయ ప్రత్యర్థులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనను రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే వ్యక్తిగత దాడులు, దుష్ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఈ సందర్భంగా సొంత పార్టీ నేతలకు కూడా బండి సంజయ్ కీలక సందేశం ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించిన ఆయన.. బీజేపీ నేతలు అంతర్గత విభేదాలు పక్కనబెట్టి అధికార లక్ష్యంగా సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే ఇప్పుడు ప్రతి కార్యకర్త లక్ష్యంగా ఉండాలన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయాన్ని ప్రస్తావిస్తూ.. ఆ గెలుపు వెనుక పార్టీ కార్యకర్తల త్యాగాలు ఉన్నాయని చెప్పారు. అక్కడ వందలాది మంది కార్యకర్తలు బలిదానం చేశారని, కేరళలోనూ బీజేపీ శ్రేణులు దాడులు ఎదుర్కొన్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ దేశ అభివృద్ధి, నిధులు, సంక్షేమం అందించేది బీజేపీనేనని స్పష్టం చేశారు.బండి సంజయ్ భావోద్వేగ ప్రసంగం సభలో ఉన్న కార్యకర్తలను కదిలించగా.. ఆయన కంటతడి ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రధాని మోదీ సమక్షంలో చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర బీజేపీలో కొత్త రాజకీయ సంకేతాలకు దారితీసే అవకాశముందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# తెలంగాణ అభివృద్ధికి రూ. 12 లక్షల కోట్లు ఇచ్చాం

**హైదరాబాద్, మే 10 :**

కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ సర్కార్... గడిచిన పదకొండేళ్లలో తెలంగాణ అభివృద్ధికి రూ. 12 లక్షల కోట్ల నిధులను కేటాయించిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల కోసం రూ. 1.85 లక్షల కోట్లు ఇచ్చామన్న ఆయన ఐదు వందేభారత్ రైళ్లు, 42 రైల్వే స్టేషన్ల అభివృద్ధి, మూడు బుల్లెట్ రైళ్లు కూడా తెలంగాణకు కేటాయించామని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న సన్న బియ్యం పథకానికి కేంద్రమే 80 శాతం నిధులు ఇస్తోందని స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. తాను చెప్పిన పథకాలు, అభివృద్ధి పనులు రాహుల్ గాంధీ ఇచ్చారా? లేక కేసీఆర్ తెచ్చారా? అని నిలదీశారు. తెలంగాణకు ఇన్ని ఇవ్వడం మోదీ ప్రభుత్వ నిబద్ధత కాదా?' అని ప్రశ్నించారు. పదేళ్లు కేసీఆర్ కుటుంబం చేతిలో బందీ అయిన తెలంగాణ, ఇప్పుడు గాంధీ కుటుంబం చేతిలో చిక్కుకుపోయిందని కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కేవలం ముస్లింల కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ మత రాజకీయాలకు తెరలేపిందని మండిపడ్డారు. ఓటర్ల సవరణ ప్రక్రియ పేరుతో ప్రభుత్వం ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టిస్తోందని మండిపడ్డారు. అబద్ధపు గ్యారంటీలతో ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటన్న కిషన్ రెడ్డి... తాము మాట తప్పం కాబట్టే కేంద్రంలో మూడు సార్లు అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. దేశంలోని 21 రాష్ట్రాల్లో బీజేపీ కూటమి అధికారంలో ఉండటమే తమ పనితీరుకు నిదర్శనమన్నారు. గత ఎన్నికల్లో తెలంగాణలో ఎనిమిది ఎంపీ సీట్లు గెలిచామనీ ఈసారి ఆ విజయపరంపర మరింత కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ విముక్తి చెందాలంటే అది కేవలం 'మోదీ గ్యారంటీ'తోనే సాధ్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఎన్నికల ముందు అమలుకు నోచుకోని హామీలు, వాగ్దానాలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను వెన్నుపోటు పొడిచిందని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు ఇప్పుడు ఏమయ్యాయని ప్రశ్నించారు.





# రాష్ట్రాల అభివృద్ధే దేశ ప్రగతికి పునాది'..

**మొదటిపేజీ తరువాయి**

ఆర్థిక వ్యవస్థలో కీలకమైన టెక్స్‌టైల్ రంగం.. ఇప్పుడు తెలంగాణ ద్వారా కొత్త దిశగా పయనిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయని అన్నారు.

రైల్వే రంగంలో తెలంగాణకు గతంతో పోలిస్తే గణనీయంగా నిధులు పెంచినట్లు ప్రధాని వెల్లడించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో రైల్వే బడ్జెట్‌లో వెయ్యి కోట్ల రూపాయలు కూడా దక్కేవి కాదని, ప్రస్తుతం ఒక్క తెలంగాణకే రూ.5,500 కోట్లకు పైగా కేటాయిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని వివరించారు. జాతీయ రహదారుల అభివృద్ధికి కూడా కేంద్రం లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని, తెలంగాణ దాని ద్వారా పెద్ద ఎత్తున లబ్ధి పొందుతోందని స్పష్టం చేశారు.

ప్రధాని పర్యటనలో భాగంగా హైదరాబాద్‌పనాజీ ఎకనామిక్ కారిడార్‌లో గుడెబల్లూర్ నుంచి మహబూబ్‌నగర్ వరకు నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి, కాజీపేటవిజయవాడ మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టు, కాజీపేట రైల్ అండర్ బైపాస్, వరంగల్ పీఎం మిత్ర పార్క్, మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ గ్రీన్ ఫీల్డ్ టెర్మినల్ వంటి కీలక ప్రాజెక్టులను ప్రారంభించారు. బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీకి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ తదితరులు ఘన స్వాగతం పలికారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టగా, రాజకీయంగా కూడా ఈ పర్యటనకు ప్రాధాన్యం నెలకొంది. తెలంగాణ అభివృద్ధి, కేంద్రరాష్ట్ర సంబంధాల పరంగా ఈ సందర్శన కీలక మైలురాయిగా మారింది.



## తెలంగాణ అభివృద్ధిపై చర్చిద్దాం

# రెండు గంటలివ్వండి..

- **ప్రధానమంత్రి మోడీకి సీఎం విజ్ఞప్తి**
- **వికసిత్ భారత్ లక్ష్యంలో తెలంగాణ భాగస్వామ్యం అవుతోంది**
- **కేంద్ర నిధుల కేటాయింపు, ప్రాజెక్టుల అనుమతుల విషయంలో వివక్షకు గురవుతున్నాం**
- **పీఎంవోలో 'సింగిల్ విండో టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేయండి**
- **జాతీయ ప్రాధాన్యత ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వండి**
- **తెలంగాణకు నిధులిచ్చి పెద్ద మనస్సు చాటండి**



**తెలంగాణ బ్యూరో మే 10 :**

వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టుల ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేశారు. వికసిత్ భారత్ లక్ష్యాలను వేగంగా సాధించేందుకు, జాతీయ ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టులకు కేంద్రం నుంచి సత్వర అనుమతులు లభించేలా ప్రధానమంత్రి కార్యాలయంలో ప్రత్యేక 'సింగిల్ విండో టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేయాలని కోరారు. వికసిత్ భారత్ కోసం ప్రధాని మోడీ.. ఎంత వేగంగా పని చేస్తున్నారో.. అంత వేగంగా తెలంగాణలో పనులు జరగడం లేదని అసహనం వ్యక్తం చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు, రెండో దశ మెట్రో రైల్ ప్రాజెక్టు, మూసీ ప్రాజెక్టు, ఫ్యూచర్ సిటీ, రేడియల్ రోడ్లు, హైదరాబాద్ మచిలీపట్నం పోర్టు కోసం హైవే.. పలు రైల్వే లైన్ వంటి అంశాలపై చర్చించేందుకు ప్రధాని మోదీ కేవలం 2 గంటల సమయం ఇవ్వాలని కోరారు. తమ ప్రతిపాదనలను అన్నింటినీ తాను ప్రధాని ముందు ఉంచుతానని వెల్లడించారు. ప్రధాని మోదీపై తెలంగాణ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. కానీ తగిన ప్రాధాన్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ జనాభాలో తెలంగాణ 3 శాతం వాటా కలిగి ఉందని.. కానీ దేశ జీడీపీకి మాత్రం 5 శాతం వాటా ఇస్తోందని పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణలో పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ హైదరాబాద్ హెచ్ఐసీసీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులతో కలిసి పాల్గొన్న సీఎం తెలంగాణ అభివృద్ధిపై ప్రధానికి పలు విజ్ఞప్తులు చేశారు.

**పెద్ద మనస్సు చూపండి**

దేశ అభివృద్ధి కోసం పనిచేస్తున్న ప్రధాని మోడీ.. తెలంగాణలో అభివృద్ధిపైనా దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రధానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అభివృద్ధికి తాము చేస్తున్న ప్రయత్నానికి కేంద్ర ప్రభుత్వం సహాయం అవసరమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ.. తెలంగాణపై పెద్ద మనసు చూపాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశాభివృద్ధిలో భాగంగా తెలంగాణ అభివృద్ధికీ సహకరించాలని కోరారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిపోయాయని.. ఇప్పుడు రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. 2047 నాటికి భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోవాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందనీ అందులో తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల వాటా ఇవ్వాలని తాము టార్గెట్ పెట్టుకున్నామని సీఎం చెప్పారు. తెలంగాణను నంబర్ వన్ చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. వీటిని సాధించేందుకు తెలంగాణను అభివృద్ధి చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం కావాలని విజ్ఞప్తి చేశారు. వికసిత్ భారత్... కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం కాదని పేర్కొన్న రేవంత్ రెడ్డి.. ఇది వికాస్ ఉత్సవం అన్నారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్‌తో తాము కలిసి నడుస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని మోదీది పెద్ద మనసు అని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చెబుతుంటారని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి.. తెలంగాణపై కూడా ఆ పెద్ద మనసు చూపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీపై తెలంగాణ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని చెప్పిన సీఎం రేవంత్.. మోదీ దేశాన్ని అభివృద్ధి చేస్తున్నారు కానీ తెలంగాణకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని తెలిపారు. దేశ అభివృద్ధిలో ఆరు మహా నగరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని సీఎం చెప్పారు. దేశ ఖజానాకు అధిక ఆదాయాన్ని ఇస్తున్న నగరాలను కేంద్రం ప్రోత్సహించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ నగరాల అభివృద్ధి, అనుమతుల కోసం ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో)లో స్పెషల్ టాస్క్ ఫోర్స్, సింగిల్ విండో విధానం కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రులను తాను అనేక సార్లు కలిశానని.. తాను కలిసిన పనుల్లో కొన్ని పనులు మాత్రమే అయ్యాయని.. మరికొన్ని ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, లోక్‌సభ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



# రాష్ట్రాల అభివృద్ధిపై వివక్ష చూపం

- **కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**
- **ఎన్నికల వరకే రాజకీయాలు చేస్తాం**
- **తెలంగాణ అభివృద్ధిపై కేంద్రం చిత్తశుద్ధితో ఉంది**
- **త్వరలోనే రీజనల్ రింగ్ రోడ్ పనులు ప్రారంభం**

**హైదరాబాద్, మే 10:**

తెలంగాణ అభివృద్ధిపై కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రాల్లో కమ్యూనిస్ట్, కాంగ్రెస్, డీఎంకే ఏ ప్రభుత్వం ఉన్నా ఎలాంటి వివక్ష లేకుండా కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. తెలంగాణలో ఏక కాలంలో 42 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరగనుందని వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు ఎయిర్‌పోర్టు మాదిరిగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హెచ్ఐసీసీలో రూ.9,500 కోట్ల అభివృద్ధి పనులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. ప్రధాని మోడీ నేతృత్వంలో వికసిత్ భారత్ లక్ష్యాలను అందుకోనున్నామని చెప్పారు. త్వరలోనే తెలంగాణలో రీజనల్ రింగ్ రోడ్ (ఆర్‌ఆర్‌ఆర్) పనులు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. మూడేళ్ల క్రితమే రీజినల్ రింగ్ రోడ్డు పనులకు కేంద్రం అంగీకరించిందని చెప్పారు. కేంద్ర కేబినెట్ ఆమోదం తర్వాత అందుకు సంబంధించిన పనులు వేగవంతంగా పూర్తవుతాయన్నారు. మోడీ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు. 2014 కు ముందు తెలంగాణలో 2400 జాతీయ రహదారులు ఉంటే ఈ 11 ఏళ్లలో సుమారు 2600 జాతీయ రహదారులు పెరిగాయన్నారు. కేంద్రం పెద్ద ఎత్తున జాతీయ రహదారులపై ఖర్చు చేస్తోందన్నారు. అలాగే రైల్వే నెట్ వర్క్ తెలంగాణలో చాలా వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. సుమారు 42 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. గతంలో నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనల్లో అప్పటి సీఎం హాజరుకాలేదని పేర్కొన్నారు.

# పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇళ్లకు ప్రధాని మోదీ..



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాసానికి వెళ్లారు. హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్‌లోని పవన్ కళ్యాణ్ ఇంటికి వెళ్లారు. సైనస్ సమస్య కారణంగా పవన్ కళ్యాణ్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వచ్చిన ప్రధాని మోదీ.. జూబ్లీహిల్స్‌లోని పవన్ కళ్యాణ్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మోదీని సాదరంగా ఆహ్వానించారు. ఆనంతరం 20 నిమిషాల పాటు పవన్ కళ్యాణ్ నివాసంలో మోదీ ఉన్నారు. ఈ సమయంలో పవన్ కళ్యాణ్ సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి కూడా ఉన్నట్లు సమాచారం. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ప్రధాని మోదీ.. సరైన విశ్రాంతి తీసుకుని త్వరగా కోలుకుని ప్రజా జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. మరోవైపు పవన్ కళ్యాణ్ ఇంటి నుంచి ప్రధాని మోదీ.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు సాదర స్వాగతం పలికారు. అనంతరం వివిధ అంశాలపై ఇరువురు నేతలు చర్చించినట్లు తెలిసింది. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రోటోకాల్ పక్కన బెట్టి మరీ.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇళ్లకు వెళ్లటం ఇప్పుడు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. సాధారణంగా ప్రధాని మోదీ ఇలాంటి అధికారిక కార్యక్రమాలకు వెళ్లినప్పుడు.. రాజకీయ నేతల ఇళ్లకు వెళ్లటం చాలా అరుదు.

అయితే దక్షిణాది రాష్ట్రాలలో బీజేపీ ప్రాబల్యాన్ని పెంచే వ్యూహంలో భాగంగానే మోదీ, పవన్ కళ్యాణ్, చంద్రబాబు నివాసాలకు వెళ్లినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్డీఏ కూటమిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇస్తున్న ప్రాధాన్యాన్ని చాటి చెప్పే వ్యూహంలో భాగంగానే ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నివాసాలకు వెళ్లినట్లు విశ్లేషణలకు వస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాలలో ఎన్డీఏ కూటమిని మరింత బలోపేతం చేసేందుకు, కొత్త భాగస్వామ్యులను ఆకర్షించే ప్రయత్నమనే విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. మొత్తంగా హైదరాబాద్ పర్యటనకు వచ్చిన మోదీ.. ఏపీ సీఎం, డిప్యూటీ సీఎం ఇళ్లకు వెళ్లటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# ఎన్ హెచ్ 65 విస్తరణ త్వరగా చేపట్టండి

- **ఎన్ హెచ్ఏఐ ఛైర్మన్ కు మంత్రి కోమటిరెడ్డి వినతి**
- **రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణంపై చర్చ**

**హైదరాబాద్, మే 10:**

నిత్యం ప్రమాదాలతో మృత్యు మార్గాలుగా పిలువబడుతున్న హైదరాబాద్ విజయవాడ రహదారి ఎనిమిది లేన్ల విస్తరణ పనులు వీలైనంత త్వరగా చేపట్టాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ ఏ ఐ) ఛైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ ను కోరారు. ఇదే రహదారిలో ఎల్బీ నగర్ నుండి హయత్ నగర్ వరకు నాగపూర్ తరహాలో 7.1కి.మీ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్న మంత్రి... దానికి సంబంధించిన డిపీఆర్ ను కేంద్ర రోడ్డు, రవాణా రహదారుల మంత్రిత్వ శాఖకు పంపిన విషయాన్ని ప్రస్తావించారు. ఆదివారం హైదరాబాద్ కు విచ్చేసిన సంతోష్ కుమార్ యాదవ్ తో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి భేటీ అయ్యారు. రీజినల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ విజయవాడ(ఎన్ హెచ్ 65) విస్తరణ పనులు ప్రారంభం పై ప్రత్యేకంగా చర్చించారు. హైదరాబాద్ విజయవాడ, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం టెండర్ ప్రక్రియ పూర్తి చేసి అతి త్వరలో పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్ హెచ్ ఏ ఐ ఛైర్మన్ మంత్రికి వివరించారు. రాష్ట్రంలో ఎన్ హెచ్ ఏ ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, చేపట్టనున్న పలు ప్రాజెక్టుల అంశాలు ఛైర్మన్ దృష్టికి మంత్రి తీసుకెళ్లారు. తెలంగాణ అభివృద్ధిలో కీలక భాగస్వామ్యంగా నిలిచే ప్రాజెక్టులు త్వరగా పూర్తయేలా చూడాలని ఎన్ హెచ్ ఏ ఐ ఛైర్మన్ ను మంత్రి కోరారు. మంత్రి వెంట రోడ్లు భవనాలు శాఖ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ,ప్రత్యేక కార్యదర్శి ప్రావిణ్య, ఎన్ హెచ్ ఏ ఐ రీజినల్ ఆఫీసర్ శివ శంకర్,ఆర్ అండ్ బి సి.ఈ లు ధర్మారెడ్డి,రాజేశ్వర్ రెడ్డి ఉన్నారు.

# బండి భగీరథపై చర్యలు తీసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి**

డీజీపీ కార్యాలయాన్ని ముట్టడించారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ చేపట్టిన ఈ ఆందోళనతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.
ఈ నిరసనకు బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ నాయకత్వం వహించారు. కేసులో నిందితుడిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే బాధిత మైనర్ బాలిక కుటుంబ సభ్యులను వేధించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులపై కూడా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని గెల్లు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ఒక విధమైన న్యాయం, సాధారణ ప్రజలకు మరో విధమైన న్యాయమా అని ప్రశ్నిస్తూ ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బాధితురాలికి పూర్తి రక్షణ కల్పించి, నిష్పాక్షిక దర్యాప్తు ద్వారా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.
నిందితుడిని కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ బీఆర్ఎస్వీ నేతలు ఆరోపించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. డీజీపీ కార్యాలయం వద్ద భారీగా పోలీసులు మోహరించి పరిస్థితిని అదుపులో ఉంచగా.. ఆందోళనకారులను అడ్డుకునే క్రమంలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది



## పెద్ద హనుమాన్ జయంతి వేడుకలకు

# ముస్తాబైన కొండగట్టు...

**జగిత్యాల:**

పెద్ద హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకుని జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో గల శ్రీ కొండగట్టులో ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామి పెద్ద జయంతి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమైనాయి. ఈ మేరకు వేద మంత్రోచ్చారణల మధ్య ఉత్సవాలకు ఆలయ అర్చకులు శుభారంభం చేశారు. ప్రతిఏటా వైశాఖ బహుళ పూర్వబాద్ర నక్షత్రం రోజున జరుగుతున్న పెద్ద హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా నేటి నుంచి 13వ తేది వరకు ఉత్సవాలను నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పెద్ద హనుమాన్ జయంతి వేడుకలకు కొండగట్టు పరిసరాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానం నుంచి స్వామి వారికి శేష వస్త్రాలు, అక్షింతలు కొండగట్టుకు చేరుకోగా, అలాగే ప్రభుత్వం తరఫున చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం స్వామి వారికి పట్టు వస్త్రాలు తీసుకొని రాగా కొండగట్టు వై జంక్షన్ నుంచి డప్పు చప్పుల మధ్య ఆలయం వరకు ఊరేగింపుగా కళాబృందాల నృత్యాలు, మంగళవాయిద్యాల నడుమ ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. కొండగట్టుకు వచ్చే అంజన్న దీక్షా స్వాములకు ప్రత్యేక ఏర్పాట్లుతోపాటు భక్తుల కోసం ఆలయంలో తడికల పందిళ్లు, క్యూ లైన్లు, 9 ప్రత్యేక ప్రసాద కౌంటర్లు, 6 లక్షల లడ్డూలు సిద్ధం చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. అలాగే తాత్కాలిక మరుగుదొడ్లు, బొజ్జా పోతన్న గుడి సమీపంలో వాహన పార్కింగ్ వసతి కల్పించారు. అలాగే కొండగట్టులో జరిగే హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా పోలీసులు బారీ భద్రతా చర్యలు చేపట్టారు.

## బీసీ కులగణన చేపట్టాలని

# గన్‌పార్క్ వద్ద నిరసన

**హైదరాబాద్, మే 10:**

దేశవ్యాప్తంగా చేపట్టబోయే జనగణనలో బీసీ కులగణన నిర్వహించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద బీసీ సంఘాల నేతలు ఆదివారం ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తమ డిమాండ్‌ను తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ ఆందోళన చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలు ప్రదర్శిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారు. గతంలో దేశ జనగణనలో బీసీ కులగణన చేపడతామని ఇచ్చిన హామీని కేంద్రం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు బీసీల కులగణన కూడా తప్పనిసరిగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బీసీల జనాభా, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన గణాంకాలు లేకుండా సమాన న్యాయం సాధ్యం కాదన్నారు.బీసీ కులగణనను చేపట్టకపోవడం మోసపూరిత చర్యగా అభివర్ణించిన నేతలు.. దేశంలో సామాజిక న్యాయం బలోపేతం కావాలంటే బీసీలకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారం అవసరమని తెలిపారు.

# ఈ ఏడాది యథావిధిగా ఇంటర్ అడ్మిషన్లు...

**హైదరాబాద్, మే 10 :**



త్వరలో ప్రారంభంకానున్న విద్యా సంవత్సరంలో యథావిధిగా ఇంటర్మీడియట్ ప్రవేశాలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రవేశాలకు సమయం తక్కువగా ఉండడం, ఇంటర్మీడియట్‌ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియకు పలు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండడంతో విద్యార్థుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా వెంటనే ప్రవేశాల ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఇంటర్మీడియట్ ను రద్దు చేసి సీబీఎస్ఈలో మాదిరే 11, 12 తరగతులు నిర్వహించాలని.. ఫలితంగా డ్రాపౌట్స్ సంఖ్య గణనీయంగా తగ్గుతుందని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. సీబీఎస్ఈతో పాటు మెజారిటీ రాష్ట్రాలు 11, 12 తరగతుల విధానాన్ని అనుసరిస్తున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం ఇంటర్మీడియట్ విద్య వేరుగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి వరకు చదివిన విద్యార్థుల్లో అత్యధికులు ఆ తర్వాత ఇంటర్మీడియట్‌కు వేరుగా ఉన్న కళాశాలల్లో చేరడం లేదు. అప్పటితో విద్యను నిలిపివేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్‌ను వేరుగా కాకుండా 11, 12 తరగతులుగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో అధికారులకు సూచించారు. ఇదే అంశాన్ని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సైతం తన నివేదికలో పేర్కొంది. ఇటీవల ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు నిలిపివేస్తూ అధికారులు ప్రకటన విడుదల చేయడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, విద్యా శాఖ కమిషనర్ యోగితా రాణాలతో ముఖ్యమంత్రి చర్చించారు. విలీనంతో ముడిపడిన పలు సాంకేతిక సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సి ఉన్నందున ఈ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించారు. విలీన ప్రక్రియకు సంబంధించి భాగస్వాములతో విస్తృతంగా సంప్రదింపులు నిర్వహించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై నియమించిన కమిటీ అధ్యయనం చేసి తనకు నివేదిక సమర్పించాలని సీఎం సూచించారు. అనంతరం శాసన సభలో చర్చించి తుది నిర్ణయం తీసుకుందామని స్పష్టం చేశారు.

# తెలంగాణలో భూముల రిజిస్ట్రేషన్ల రష్..

**మొదటిపేజీ తరువాయి**

ఎంపిక చేసిన 15 ప్రధాన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పనివేళలను అమలు చేయాలని నిర్ణయించారు. ఈ నాలుగు రోజుల పాటు కార్యాలయాలు ఉదయం 9.30 గంటల నుంచే ప్రారంభమై సాయంత్రం 6.30 గంటల వరకు నిరంతరాయంగా సేవలు అందించనున్నాయి.
చంపాపేట్, సరూర్‌నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, ఫరూఖ్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ ఆర్వో, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్ కార్యాలయాల్లో ఈ ప్రత్యేక ఏర్పాట్లు అమల్లో ఉంటాయి. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలకు తాగునీరు, షామియానాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని మంత్రి స్పష్టం చేశారు.
సర్వర్లపై ఒత్తిడి తగ్గించేలా సాంకేతిక ఏర్పాట్లు బలోపేతం చేయాలని, స్లాట్ బుకింగ్‌ల సంఖ్య పెంచాలని ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతును మంత్రి ఆదేశించారు. అవసరమైతే పనివేళలను మరింత పొడిగించేందుకూ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో తహసీల్దార్ కార్యాలయాలతోనూ సమన్వయం పెంచాలని సూచించారు.
భూముల మార్కెట్ విలువల సవరణ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.19 వేల కోట్ల ఆదాయం సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా కొకపేట్, గండిపేట్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ప్రభుత్వ ధరలు, వాస్తవ మార్కెట్ ధరల మధ్య ఉన్న భారీ వ్యత్యాసాన్ని తగ్గించేందుకు శాస్త్రీయ విధానంలో రేట్ల సవరణ చేపడుతోంది. ధరలు భారీగా పెరగకముందే రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవాలన్న ఉద్దేశంతో ప్రజలు ముందస్తు చర్యలకు దిగుతున్నారు. ఈ క్రమంలో పారదర్శకంగా, వేగంగా సేవలు అందించాలని ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది.

# అమెరికాలో తెలంగాణ టెక్కీ మృతి

- **గద్వాల వాసి సునీల్ కుమార్ గుండెపోటుతో కన్నుమూత**
- **ఫ్లోరిడాలో ఇంటి ఆవరణలోనే కుప్పకూలిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్**
- **మూడేళ్ల క్రితం మెరుగైన అవకాశాల కోసం అమెరికాకు వెళ్లిన సునీల్**

**హైదరాబాద్, మే 10:**

అమెరికాలోని తెలుగు సమాజంలో విషాదం చోటుచేసుకుంది. తెలంగాణకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జి. సునీల్ కుమార్ (51) గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణానికి చెందిన సునీల్ కుమార్ ప్రస్తుతం అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం టాంపా నగరంలో నివసిస్తున్నారు. రెండు రోజుల క్రితం ఆయన తన ఇంటి ఆవరణలోనే ఒక్కసారిగా కుప్పకూలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. సునీల్ కుమార్ ప్రముఖ ఐటీ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. కొన్నేళ్ల పాటు చెన్నైలో ఉద్యోగం చేసిన ఆయన.. మెరుగైన కెరీర్ అవకాశాల కోసం మూడేళ్ల క్రితం అమెరికాకు వెళ్లారు. ఇటీవలే మరో కంపెనీలో చేరినట్లు ఆయన చిన్ననాటి స్నేహితులు తెలిపారు. కుటుంబ బాధ్యతల మధ్య కష్టపడి ఎదిగిన సునీల్ ఆకస్మిక మరణం అందరినీ షాక్‌కు గురిచేసింది. సునీల్‌కు భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. గద్వాలలోని కుటుంబ సభ్యులు, బంధువులు ఈ దుర్వార్తతో శోకసంద్రంలో మునిగిపోగా.. అమెరికాలోని స్నేహితులు, తెలుగు సంఘాల ప్రతినిధులు కుటుంబానికి అండగా నిలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. విదేశాల్లో స్థిరపడినా స్వగ్రామంతో అనుబంధం కొనసాగించిన సునీల్.. స్నేహశీలి, కష్టపడే వ్యక్తిగా గుర్తింపు పొందినట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఆయన ఆకస్మిక మరణం గద్వాల ప్రాంతంతో పాటు అమెరికాలోని తెలుగు వర్గాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది

# జూన్ 2లోపు ఉద్యమకారుల హామీలు అమలు చేయాలి

- **టీఆర్ఎస్ చీఫ్ కవిత**
- **హామీలు అమలు చేయకపోతే ఉద్యమకారులతో కలిసి ఆందోళన**

**హైదరాబాద్, మే 10:**



ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకు జూన్ 2 వరకు గడువు ఇస్తున్నట్లు టీఆర్ఎస్ చీఫ్ కవిత ప్రకటించారు. అప్పటికీ హామీలు అమలు చేయకుంటే ఉద్యమకారులతో కలిసి ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. జార్ఖండ్ ప్రభుత్వం ఉద్యమకారులకు అందిస్తున్న సంక్షేమ పథకాల తరహాలో తెలంగాణలో ఉద్యమకారులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఆదివారం జూబ్లీహిల్స్ లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆమె తెలంగాణ ఉద్యమకారుల సంఘాలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లకు మద్దతు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు భువనగిరి జిల్లా కేంద్రంలో సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. భూపోరాటాలు ఉధృతం చేయాలనీ జిల్లాల వారీగా ఉద్యమకారులతో సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. సమావేశం అనంతరం ఉద్యమకారులతో కలిసి ఆమె సహపంక్తి భోజనం చేశారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు రూప్ సింగ్, సయ్యద్ ఇస్మాయిల్, మలి దశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సామ అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడు మూల ప్రభాకర్ గౌడ్, కార్యదర్శులు వెలమల రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షులు బోగి పద్మ, నాయకులు గుస్సా రవీందర్, అరుణ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు పూస శ్రీనివాస్, కొడిమల కృష్ణ, డీఎస్ మాణిక్యమ్మ, తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు రామగిరి ప్రకాశ్, ఉపాధ్యక్షులు బీరకాయల మధుసూదన్, భరత్ రెడ్డి, తొలి దశ ఉద్యమకారుల సంఘం ఉపాధ్యక్షులు సాజిద సికిందర్, శ్రీవల్లి, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కె. సత్యనారాయణ పాల్గొన్నారు.

# కావాలనే నా పేరు వాడుకుంటున్నారు

- **నాపై అసత్య ప్రచారాలపై చర్యలు తీసుకోండి**
- **సైబర్ క్రైమ్ పోలీసులకు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఫిర్యాదు**

**హైదరాబాద్, మే 10 :**

తన పేరుతో సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలపై గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్ మండిపడ్డారు. తన పేరును వాడుకుంటూ నకిలీ ఖాతాల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివారం ఆయన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత కొంత కాలంగా ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్ వంటి వేదికల్లో నకిలీ ఖాతాల ద్వారా అభ్యంతరకరమైన వ్యాఖ్యలు, కల్పిత వార్తలు పోస్టు చేస్తున్నట్లు ఆయన గుర్తించారు. తప్పుడు ఐడీతో పోస్టులు చేస్తున్న ఫేస్ బుక్ ఐడీలను తన ఫిర్యాదులో పేర్కొంటూ ఇలాంటి చర్యలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రజలకు తన సోషల్ మీడియా ఖాతాలపై క్లారిటీ ఇచ్చారు. తనకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లో ఎటువంటి అధికారిక ఖాతాలు లేవని స్పష్టం చేశారు. తాను కేవలం ఎక్స్ (ట్విట్టర్) లోని తన వెరిఫైడ్ హ్యాండిల్ @TigerRajaSingh ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటానని తెలిపారు. తన ఎక్స్ ఖాతాలో లేని ఏ సమాచారాన్ని కూడా ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. ఒక ప్రజా ప్రతినిధి ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న అసాంఘిక శక్తులను గుర్తించి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏసీపీ సైబర్ క్రైమ్‌ను ఆయన కోరారు. ఆ నకిలీ పేజీలను తక్షణమే బ్లాక్ చేయాలని విన్నవించారు. నిర్ధారణ లేని వార్తలను తన పేరుతో ప్రచారం చేసే సంస్థలపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# మచ్చలేని జీవితం నాది..

**హైదరాబాద్, మే 10:**

తన కుమారుడు బండి భగీరథ్ మీద వస్తున్న ఆరోపణలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.ఇవన్నీ నిరాధార ఆరోపణలుగా పేర్కొన్న బండి సంజయ్ .. తన ప్రజా జీవితమంతా చట్టాన్ని గౌరవించానని, ఎలాంటి మచ్చ లేకుండా జీవించానన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభ సమయంలో తనను అప్రతిష్టపాలు జేసేందుకు కావాలని చేస్తున్న కుట్రగా పేర్కొన్నారు. "ఇటీవల నిరాధార ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. నా ప్రజా జీవితమంతా చట్టాన్ని గౌరవిస్తూ, రాజ్యాంగానికి కట్టుబడి ఉన్న విషయాన్ని తెలియజేస్తున్నా. నేను ఎలాంటి మచ్చ లేకుండా జీవించా. అలాగే న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసాన్ని కలిగి ఉన్నా. పిల్లలను, కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి లాగటం.. నాతో రాజకీయంగా పోరాడేందుకు ధైర్యం లేని వారి నిస్సహాయతను తెలియజేస్తోంది. కిందిస్థాయి నుంచి వచ్చి, కార్పొరేటర్‌గా పనిచేసి, కఠోర శ్రమ, ప్రజల మద్దతుతో అంచెలంచెలుగా కేంద్ర మంత్రి అయిన ఒక బీసీ నాయకుడి ఎదుగుదలను కొన్ని శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి.

**'నా మీద కుట్రలు చేస్తున్నారు'.. బండి సంజయ్ కంటతడి**

రేపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు ముందు, నన్ను వ్యక్తిగతంగా అప్రతిష్ట పాలు చేయడానికి ఉద్దేశించిన రాజకీయ కుట్ర ఇది అని స్పష్టంగా తెలుస్తోంది.ఏది సరైనదో, ఏది తప్పో న్యాయవ్యవస్థే నిర్ణయిస్తుందని నేను నమ్ముతున్నా. కాలమే ప్రతి ఆరోపణకు సమాధానం చెబుతుంది, ప్రతి కుట్రను బయటపెడుతుంది. సత్యమేవ జయతే.. " అంటూ బండి సంజయ్ ట్వీట్ చేశారు. మరోవైపు ఓ కుటుంబం తనను హనీ ట్రాప్ చేసి.. ఐదు కోట్లు డిమాండ్ చేస్తోందంటూ బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కరీంనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ కొంపల్లికి చెందిన ఓ ఫ్యామిలీ తనను బ్లాక్ మెయిల్ చేస్తోందంటూ బండి భగీరథ్ పోలీసులను ఆశ్రయించారు.
అయితే ఇదే సమయంలో యువతి కుటుంబం కూడా ఫిర్యాదు చేయటం సంచలనం రేపుతోంది. భగీరథ్ యువతిని ఇబ్బందులకు గురి చేశారంటూ ఆమె కుటుంబం హైదరాబాద్‌లో పోలీసులకు ఫిర్యాదు చేయటంతో.. ఈ విషయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే బండి సంజయ్ ఇదో రాజకీయ కుట్రగా పేర్కొంటూ ట్వీట్ చేశారు.



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న భారత ప్రధాన ఎన్నికల కమిషనర్

**తిరుమల,మే 10 :** భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఆదివారం ఉదయం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయ మహా ద్వారం వద్ద టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఆలయ అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో మూలవిరాట్టు శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని, వకుళమాతను, ఆనంద నిలయ విమాన వేంకటేశ్వరుని, భాష్యకార్ల సన్నిధిని, యోగ నరసింహ స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ వివేక్ యాదవ్, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం,జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు పాల్గొన్నారు.

# డెహ్రాడూన్‌లో ఘోర ప్రమాదం..

## అనకాపల్లికి చెందిన ఆర్మీ జవాన్ దుర్మరణం




**అనకాపల్లి:** విధి నిర్వహణలో జరిగిన ఘోర ప్రమాదంలో భారత సైన్యానికి చెందిన ఓ తెలుగు జవాన్ ప్రాణాలు కోల్పోయారు. అనకాపల్లి మండలం వెంకుపాలెం గ్రామానికి చెందిన రాపేటి పూర్ణచంద్రశేఖర్ (37) శుక్రవారం రాత్రి డెహ్రాడూన్‌లో మరణించారు. ఆయన ఆర్మీలో నాయక్‌గా పనిచేస్తున్నారు. ఈ ఘటన ఆయన స్వగ్రామంలో, కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, శుక్రవారం రాత్రి పూర్ణచంద్రశేఖర్ ట్రక్కులో విధులకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఒక చోట ఆర్చి ఒక్కసారిగా కూలిపోవడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ దుర్ఘటనలో నాగాలాండ్‌కు చెందిన మరో సైనికుడు కూడా మరణించినట్లు సమాచారం. అయితే, ప్రమాదం జరిగిన తీరుపై సైన్యం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. పూర్ణచంద్రశేఖర్‌కు భార్య గ్రేసి, ఐదేళ్ల కుమారుడు, రెండేళ్ల కుమార్తె ఉన్నారు. కేవలం నెలన్నర క్రితమే ఆయన తన కుటుంబాన్ని డెహ్రాడూన్‌కు తీసుకెళ్లారు. ఇంతలోనే ఈ విషాదం జరగడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. జనసేన నియోజకవర్గ ఇన్ చార్జి భీమరశెట్టి రామకృష్ణ వెంకటపాలెంలోని ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ డెహ్రాడూన్‌లోని ఆర్మీ ఉన్నతాధికారులతో మాట్లాడారు. జవాన్ భౌతిక కాయాన్ని స్వగ్రామానికి తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ వార్త తెలియగానే వెంకుపాలెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కేరళ సీఎం పీఠంపై ఉత్కంఠ..

## వేణుగోపాల్ వైపే రాహుల్ గాంధీ మొగ్గు?

## సతీశన్ వర్గం అసంతృప్తి..

## ఢిల్లీ వేదికగా ముదురుతున్న గ్రూపు రాజకీయాలు

## ముగిసిన ఏఐసీసీ పరిశీలకుల అభిప్రాయ సేకరణ

## నేడు ఖర్గేతో కీలక భేటీ

**తిరువనంతపురం, మే 10:** కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి ఆరు రోజులు గడుస్తున్నా, ముఖ్యమంత్రి ఎంపిక వ్యవహారం ఇంకా ఓ కొలిక్కి రాలేదు. సీఎం పీఠం కోసం కాంగ్రెస్ పార్టీలో ముగ్గురు సీనియర్ నేతల మధ్య గట్టి పోటీ నెలకొన్నప్పటికీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వైపే అధిష్ఠానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన అత్యంత సన్నిహితుడైన వేణుగోపాల్‌కే బాధ్యతలు అప్పగించాలని భావిస్తుండటంతో కేరళ రాజకీయాలు ఢిల్లీకి చేరాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ కావడానికి ముందే రాహుల్ గాంధీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మెజారిటీ ఎమ్మెల్యేలు వేణుగోపాల్‌కు మద్దతు తెలుపుతున్నారని అధిష్ఠానం భావిస్తోంది. అయితే, శాసనసభలో విపక్ష నేతగా పనిచేసిన వీడీ సతీశన్ దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రాహుల్ గాంధీతో జరిగిన భేటీలో సతీశన్ తన అసంతృప్తిని బాహాటంగానే వెలిబుచ్చినట్లు సమాచారం. వేణుగోపాల్ కేవలం పార్టీలో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని, ఆయన సిఫార్సు చేసిన అభ్యర్థుల వల్ల కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ నష్టపోయిందని సతీశన్ ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేసులో కేసీ వేణుగోపాల్, వీడీ సతీశన్‌తో పాటు సీనియర్ నేత రమేశ్ చెన్నితాల కూడా ఉన్నారు. ఎమ్మెల్యేల మద్దతు వేణుగోపాల్‌కు ఉన్నప్పటికీ, ప్రజల్లో సతీశన్ పట్ల సానుకూలత ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గ్రూపు రాజకీయాల ఆరోపణలు, పోస్టర్ల వివాదం నేపథ్యంలో అధిష్ఠానం ఎవరిని ఎంపిక చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. మిత్రపక్షాల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుని, ఒకటి రెండు రోజుల్లో ఏఐసీసీ అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది.



# తమిళనాట 'దళపతి' శకం.. సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారం

- తొలి సంతకం 'ఉచిత విద్యుత్' ఫైలుపైనే..
- 200 యూనిట్ల వరకు లబ్ధి
- ముఖ్యమంత్రికి శ్రీలంక అధ్యక్షుడు విక్రమసింఘే శుభాకాంక్షలు
- కేబినెట్‌లో 'కీర్తన'కు చోటు




**చెన్నై, మే 10:** తమిళనాడు రాజకీయాల్లో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, సినీ నటుడు విజయ్ ఆదివారం తమిళనాడు ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ భారీ వేడుకలో గవర్నర్ ఆయనతో ప్రమాణం చేయించారు. విజయ్‌తో పాటు తొమ్మిది మంది మంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా పలువురు జాతీయ స్థాయి నేతలు హాజరై నూతన ప్రభుత్వానికి మద్దతు ప్రకటించారు.

### హామీల అమలు దిశగా తొలి అడుగు

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే విజయ్ తన ఎన్నికల హామీల అమలుపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే ఫైలుపై ఆయన తన తొలి సంతకం చేశారు. అనంతరం మహిళా భద్రత, ఉచిత బస్సు ప్రయాణం, డ్రగ్స్ వ్యతిరేక పోరాటం వంటి కీలక హామీలకు సంబంధించిన ఫైళ్లపై సంతకాలు చేసి తన ప్రాధాన్యతలను చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీలంక అధ్యక్షుడు స్పందిస్తూ విజయ్‌కు అభినందనలు తెలిపారు. భారత్-శ్రీలంక మధ్య, ముఖ్యంగా తమిళనాడుతో ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలు భవిష్యత్తులో మరింత బలోపేతం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### విజయ్ కేబినెట్‌లో 'తెలుగు' వ్యూహకర్త కీర్తన

విజయ్ మంత్రివర్గంలో విరుదునగర్ జిల్లా శివకాశి నుంచి గెలిచిన ఎస్. కీర్తన (29) చోటు దక్కించుకోవడం విశేషం. ఆమె ఈ కేబినెట్‌లో అతి పిన్న వయస్కురాలిగా, ఏకైక మహిళా మంత్రిగా రికార్డు సృష్టించారు. గతంలో ఏపీలో టీడీపీకి డిజిటల్ వ్యూహకర్తగా పనిచేసి 'సూపర్ సిక్స్' పథకాల ప్రచారంలో కీలక పాత్ర పోషించిన నేపథ్యం ఆమెకు ఉంది. ఐపాక్ వంటి సంస్థల్లో పనిచేసిన అనుభవం, తెలుగు, తమిళం, హిందీ సహా పలు భాషల్లో అనర్గళంగా మాట్లాడగల సామర్థ్యం కీర్తనకు రాజకీయాల్లో ప్లస్ అయ్యాయి. శివకాశి చరిత్రలో గెలిచిన తొలి మహిళా ఎమ్మెల్యేగా ఆమె చరిత్ర సృష్టించారు.

### గత ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు..

పదవిని చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రి విజయ్ గత డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రం సుమారు రూ. 10 లక్షల కోట్ల అప్పుల ఊబిలో ఉందని, ఖజానాను ఖాళీ చేసి వెళ్లారని ఆరోపించారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై త్వరలోనే శ్వేతపత్రం విడుదల చేస్తానని ప్రకటించారు. తన పాలనలో అవినీతికి తావుండదని, తప్పు చేస్తే తన వారినైనా వదిలిపెట్టబోనని హెచ్చరించారు. "నేను మీలో ఒకడిని.. అసిస్టెంట్ డైరెక్టర్ కొడుకుగా నాకు ఆకలి, పేదరికం తెలుసు" అంటూ ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు. మత సామరస్యానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, అందరినీ కలుపుకుపోతామని విజయ్ స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో మోదీ పర్యటన

## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**హైదరాబాద్:** భాగ్యనగరంలోని హైటెక్‌సిటీలో గల హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌కు ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సత్కరించారు. అనంతరం.. మోదీకి వెండి నంది విగ్రహాన్ని బహుకరించారు. ఇక.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శ్రీరాముడి ప్రతిమను మోదీకి బహూకరించారు. తెలంగాణలో మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశ్రామికాభివృద్ధి, రవాణా, ఆరోగ్య రంగాల పురోగతికి సంబంధించి సుమారు రూ.9,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం సహా మరికొన్ని ప్రాజెక్టులను ప్రారంభించారు. వీటిలో రూ.3,180 కోట్లతో చేపట్టే రహదారి పనులు, రూ.2,360 కోట్లతో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ఉన్నాయి. రూ.610 కోట్లతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ టెర్మినల్‌కు శ్రీకారం చుట్టిన మోదీ.. రూ.1,243 కోట్లతో కాజీపేట-విజయవాడ ట్రిపులింగ్ పనులను ప్రారంభించారు. అనంతరం రూ.1,700 కోట్లతో నిర్మించిన పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభత్సవంలో పాల్గొన్న ప్రధాని.. రూ.300 కోట్లతో నిర్మించిన రైలు అండర్ రైల్ బైపాస్ లైన్‌నూ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోదీతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రధాని ప్రారంభించిన ప్రాజెక్టుల్లో వరంగల్‌లో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుకానున్న పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్క్, జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంత విస్తరణ, హైదరాబాద్-పనాజీ ఆర్థిక కారిడార్‌కు సంబంధించిన జాతీయ రహదారి పనులు, మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ గ్రీన్‌ఫీల్డ్ టెర్మినల్, హైటెక్‌సిటీలో ఆధునిక క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వంటి కీలక ప్రాజెక్టులున్నాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో రాష్ట్రాల పాత్ర కీలకమన్నారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఆధునిక మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, రహదారులు, ఆరోగ్య సేవల విస్తరణ ద్వారా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మోదీ తెలిపారు.






# సీఎంగా అయ్యాకే వేగం పెంచిన విజయ్

## గంటల వ్యవధిలోనే కీలక ఐఏఎస్‌ల బదిలీలు

**చెన్నై, మే 10 :** తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొద్ది గంటల్లోనే టీవీకే అధినేత సి. జోసెఫ్ విజయ్ పరిపాలనలో తనదైన ముద్ర వేయడం ప్రారంభించారు. అధికార యంత్రాంగాన్ని చురుగ్గా మార్చేందుకు సమర్థులైన ఐఏఎస్ అధికారులను కీలక స్థానాల్లో నియమిస్తూ తొలి పరిపాలనా నిర్ణయాలు తీసుకున్నారు. తమిళనాడు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి డా. పి. సెంథిల్‌కుమార్‌ను ముఖ్యమంత్రికి అదనపు ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి-×గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి కార్యాలయంలో అత్యంత కీలక బాధ్యతలు ఆయనకు అప్పగించినట్లు తెలిసింది. అలాగే ఆది ద్రావిడ, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్న ఐఏఎస్ అధికారి జి. లక్ష్మీప్రియను ముఖ్యమంత్రి కార్యదర్శి-××గా నియమించారు. పరిపాలనలో వేగం, సమన్వయం పెంచేందుకు అనుభవజ్ఞులైన అధికారులను ఎంపిక చేసినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యమంత్రికి అదనపు ప్రధాన కార్యదర్శి/కార్యదర్శి-I, కార్యదర్శి-II పోస్టులు ఐఏఎస్ పే రూల్స్-2016 ప్రకారం ప్రధాన కార్యదర్శి స్థాయి హోదాలకు సమానమని ప్రభుత్వం స్పష్టం చేసింది. విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన రోజునే వరుస నిర్ణయాలు తీసుకోవడం తమిళనాడు అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రానున్న రోజుల్లో మరిన్ని ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలు చోటుచేసుకునే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కాగా, ఆదివారం చెన్నైలో జరిగిన కార్యక్రమంలో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు తొమ్మిది మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. శాఖల కేటాయింపుల విషయంలో కూడా సీఎం విజయ్ ఇప్పటికే పూర్తి స్పష్టతతో ఉన్నట్లు సమాచారం. కొత్త ప్రభుత్వంలో వేగవంతమైన పరిపాలనకు సంకేతాలివేనని అభిమానులు, పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు.




# జాతీయ స్థాయిలో ఏపీ పంచాయతీల జోరు..

## దేశంలోనే రెండో స్థానం!

## దీన్ దయాళ్ ఉపాధ్యాయ్, నానాజీ దేశ్ ముఖ్ పురస్కారాల్లో రాష్ట్రానికి గుర్తింపు

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**అమరావతి, మే 10:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మరో కీలక గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్-2025', 'నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ పురస్కార్-2025' అవార్డుల్లో దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రెండో స్థానాన్ని సాధించి రికార్డు సృష్టించింది. రాష్ట్రం సాధించిన ఈ అరుదైన గౌరవంపై ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన, రాష్ట్ర అభివృద్ధిలో ఇది ఒక మైలురాయి అని అభివర్ణించారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో గ్రామాల్లో చేపడుతున్న వినూత్న అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం గర్వకారణమని తెలిపారు. గ్రామస్థాయిలో పనిచేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజల సమష్టి కృషి వల్లే ఈ అద్భుత విజయం సాధ్యమైందని ఆయన కొనియాడారు. వివిధ విభాగాల్లో జాతీయ స్థాయి అవార్డులు సాధించి రాష్ట్ర కీర్తిని ఇనుమడింపజేసిన గ్రామ పంచాయతీలను పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ జాబితాలో శృంగవరం, బొక్కసంపాలెం, చెముళ్లపల్లి, గుండమాల గ్రామాలు నిలిచాయని ఆయన పేర్కొన్నారు. ఈ గ్రామాల సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజల భాగస్వామ్యంతో పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారానే ఈ గుర్తింపు లభించిందని, భవిష్యత్తులో మరిన్ని పంచాయతీలు ఈ దిశగా అడుగులు వేయాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

## బండ్లగూడ, ప్రజాసాయి గార్డెన్ లో రూల్స్ కాపీల దగ్ధం



- ఓఎస్ హెచ్, ఎస్ఎస్, ఐఆర్ కోడ్లను వ్యతిరేకిస్తు రూల్స్ కాపీల దగ్ధం

**కీసర,రాజముద్ర న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం ఓఎస్ హెచ్, ఎస్ఎస్, ఐఆర్ కోడ్లకు ఈ రూల్స్ ను వ్యతిరేకిస్తు మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) కీసర మండల పరిధిలోని బండ్లగూడ ప్రాంతం ప్రజాసాయి గార్డెన్ వద్ద రూల్స్ కాపీల దగ్ధం చేశారు. అనంతరం సిఐటియు నాయకులు కీసర మండల కన్వీనర్ బంగారు నర్సింగ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఇదే రకంగా కొన సాగిస్తే కార్మిక వర్గం తమ హక్కుల కోసం తిరుగుబాటు తప్పదన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కొడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ కు ఓ ఎస్ హెచ్, ఐఆర్ కోడ్ ల రూల్స్ నూ సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. రాబోయే కాలంలో అన్ని వర్గాల కార్మికుల్ని ఏకంగా చేసి ఆందోళన పోరాటాలనూ పెద్ద ఎత్తున రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయ కులు ఇ.దేవేందర్, బి.హరి ప్రసాద్,కె. దినేష్, చిన్నారి మహేష్, సిహెచ్.మహేష్,బి.ప్రకాష్, కె.సుధాకర్,బి.నాగరాజు, ప్రభాకర్, కె.నాగమణి, కె.లక్ష్మి,డి.లక్ష్మి, ఎస్.శశి రేఖ,పావని,లింగమణి,కళమ్మ,రాణి,శ్యామల, భారతి తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల అడుగుజాడల్లో మాల సంక్షేమ సంఘం



**కీసర, రాజముద్ర న్యూస్:**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడ, రాజీవ్ గృహకల్ప కాలనీ ఆర్ జి కె మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్ఞానానికి ప్రత్యేక, ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 218వ వారం పూల మాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినాయకరావు, అలాగే మహాత్మ జ్యోతిరావు పూలే గారి 18వ వారం పూలమాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాయింట్ సెక్రెటరీ గ్యాస్ వెంకటేష్ లు హాజరై మహనీయుల విగ్రహాలకు ఘనంగా పూలమాలల సమర్పించారు. అనంతరం ముందుగా షెడ్యూల్డ్ కులాలను ఎ, బి, సి, డి గ్రూపులుగా వర్గీకరించడాన్ని వ్యతిరేకిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనీ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పోతుల విఘ్నేశ్వరరావు (పివి రావు) దళిత మాల మహానాడు ఉద్యమానికి నాయకత్వం వహించిన దళిత నాయకుడు పి వి రావు మే10న జన్మదిన శుభ సందర్భంగా వారికి ఒక నిమిషం మౌనం పాటించి అనంతరం చైతన్య భూమిలో వెలసిన మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలకు ఘనంగా పూలమాలలతో పాటు మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ పివి రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీకే కాలనీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాట రాజు గౌరవ అధ్యక్షుడు అబ్బులు, మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, మాల సంక్షేమ సంఘం కోశాధికారి చెన్నయ్య, మాల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోలాటి రాజు,జయమయ్య, గ్యాస్ వెంకటేష్, శ్రీనివాస్, వినాయక రావు, అనిల్, కనకయ్య పాల్గొన్నారు

## మోదీ సభకు తరలిన నేలకొండపల్లి బీజేపీ

### పాగర్తి సుధాకర్ నేతృత్వంలో కార్యకర్తల భారీ ర్యాలీ




**ఖమ్మం, రాజముద్ర న్యూస్**

నేలకొండపల్లి, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నేడు జరగనున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు నేలకొండపల్లి మండలం నుంచి బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారుమండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు జెండాలు చేపట్టి నినాదాలు చేస్తూ సికింద్రాబాద్కు బయలుదేరారు.సభకు మల్లెబోయిన గోవిందరావు, మండల ప్రధాన కార్యదర్శి చావా కిరణ్ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నున్నా రవికుమార్ పాలేరు ఇంచార్జ్ కృష్ణారావుజిల్లా నాయకులు కోటి హనుమంత రావు, సూరెపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినూద్దీన్, కందరబోయిన వెంకటరమణ, గుండెపొంగు క్రాంతి, కందరబోయిన గోపి, కొండా హర్ష వర్ధన్, పుట్టా సత్యనారాయణ, బ్రహ్మవరపు నాగరాజు, లింగనబోయిన వెంకటేశ్వర్లు, మూడు రమేష్, జోగుపర్తి నారాయణరావు, పల్లపు ఉమ, బానోత్ శ్రీనివాసరావు, కూరపాటి రామాచారి, మీగడ గోపి, జెల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు..

## విద్యుత్ షాక్ తో మేక మృతి

**రామారెడ్డి రాజ్యముద్ర న్యూస్**

విద్యుత్ షాక్ తో మేక మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం, రామారెడ్డి మండలం లోని రెడ్డి పేట గ్రామానికి చెందిన సూల చంద్రం కు చెందిన మేక, గ్రామ శివారు లోని ఉల్లెంగ చెరువు కట్టపై విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తగిలి, విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

# మహనీయులకు ఘనంగా 15వ వారం జ్ఞానమాల

- ఆర్జీకే మహనీయులు బీఆర్ అంబేద్కర్-బాబు జగ్జీవన్ రామ్ లకు ఘనంగా పూలమాలలు

**కీసర, రాజముద్ర న్యూస్:**





కీసర సర్కిల్ పరిధిలో దమ్మాయిగూడ ఆర్జీకే కాలనీలోని ఆటో స్టాండ్ ఆవరణ లోనీ మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ లకు 15వ జ్ఞాన మాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాకటి మల్లికార్జున్ రెడ్డి,సతీమణి సుజాత రెడ్డి,కీసర పోలీస్ స్టేషన్ ఎస్సై నాగరాజు లు విచ్చేసి మహనీయులకు ఘనంగా పూలమాలలు అర్పించారు. ఎస్ ఐ నాగరాజు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి వాడిని ఆయన స్ఫూర్తి తో సమాజంలో అణగారిన పేద వెనుకబడిన వర్గాలకు సామూహిక రక్షణ కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అలాగే వివిఎంఆర్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ వాకటి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ.. నేను ఒక విద్యా సంస్థలకు అధిపతిగా మీకు చెప్పేదొకటే విద్య అనేది సమాజంలో మార్పు తీసుకురావడానికి, సమస్యల నుంచి విముక్తి పొందడానికి ఉన్న ఏకైక ఆయుధం విద్య ఒక్కటే మార్గం అంటూ, బడుగు బలహీన వర్గాల పిల్లలూ చదువుకోండి, ఆందోళన చేయండి, సంఘటితం కండి.. అంటే విద్య ద్వారా జ్ఞానాన్ని సంపాదించి, హక్కుల కోసం పోరాడే ఒక శక్తులుగా ఎదగాలని జ్ఞానోదయాన్ని ఉపదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ జి కె అంబేద్కర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ మంగళ పూరి వెంకటేష్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు డా.గొల్లూరి రాజు,జనరల్ సెక్రెటరీ ఉల్లి సురేష్ ముదిరాజ్, కీసర అంబేద్కర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పులిపాక తిరుపతి, తెలంగాణ ఉద్యమకారుడు మాదాసి రవి, కృష్ణ, ఎల్లయ్య,ఆర్జికే కాలనీ, డబల్ బెడ్ రూమ్,అహ్మద్ గూడ పెద్దలు, కాలనీలో స్థానిక ప్రజలు, అంబేద్కర్ అసోసియేషన్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పిండిప్రోలు జూనియర్ కళాశాల నిధులు స్వాహా

- మాజీ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్పై మంత్రి పొంగులేటికి ఫిర్యాదు
- 10 లక్షలు డ్రా చేసి వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నారని ఆరోపణ

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :**



గ్రామస్తుల డిమాండ్



పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిధుల దుర్వినియోగం కలకలం రేపుతోంది. మాజీ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ ఉపేందర్ కళాశాల నిధులు సుమారు 10 లక్షల రూపాయలు అక్రమంగా డ్రా చేశారని ఆరోపిస్తూ శనివారం తిరుమలాయపాలెంలో జరిగిన ప్రజా దర్బార్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఫిర్యాదు అందింది.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వాతి మంత్రికి ఇచ్చిన ఫిర్యాదులో "ఇటీవల బదిలీపై వెళ్లిన మాజీ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ ఉపేందర్, నిబంధనలకు విరుద్ధంగా ఖాళీ చెక్కులపై సంతకాలు చేయించుకొని ప్రభుత్వ నిధులు డ్రా చేశారు. కళాశాల అభివృద్ధికి వినియోగించాల్సిన సొమ్మును వ్యక్తిగత అవసరాలకు వాడుకుని స్వాహా చేశారు" అని పేర్కొన్నారు.

ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, నిధుల గోల్మాల్కు పాల్పడిన ఉపేందర్పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వెంటనే విధుల నుంచి తొలగించాలని పిండిప్రోలు గ్రామస్తులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

**మంత్రి ఆదేశం ...**

ఫిర్యాదుపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, నిధుల దుర్వినియోగంపై తక్షణమే విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## అక్రమంగా భారీ షట్టర్ల నిర్మాణం



- అనుమతులకు విరుద్ధంగా అక్రమ షట్టర్ల నిర్మాణం...
- రోడ్ టర్నింగ్ వద్ద పెరుగుతున్న యాక్సిడెంట్ భయం...
- వెంకటాద్రి నగర్లో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం...
- ట్రాఫిక్కు అడ్డంకిగా కమర్షియల్ నిర్మాణాలు..

**నాగారం, రాజముద్ర న్యూస్:**

ఘట్కేసర్ సర్కిల్-6 పరిధిలోని నాగారం డివిజన్ వెంకటాద్రి నగర్ కాలనీ మెయిన్ రోడ్ టర్నింగ్ వద్ద అనుమతులకు విరుద్ధంగా అక్రమ కమర్షియల్ షట్టర్ల నిర్మాణం కొనసాగుతుండటంపై స్థానిక కాలనీవాసులు, వాహనదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్టీల్ పార్కింగ్ కోసం వినియోగించాల్సిన స్థలాన్ని ఈ టి యజమాని తన స్వలాభం కోసం ఏకంగా వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగిస్తూ షట్టర్లు నిర్మిస్తున్నారని ఆరోపిస్తున్నారు. నిత్యం ప్రధాన రహదారి మలుపు వద్ద ఈ నిర్మాణాలు చేపట్టడంతో వాహనదారులకు ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు చెబుతున్నారు. ఈ మార్గంలో ప్రతి రోజూ స్కూల్ బస్సులు, లారీలు, ఇతర భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రోడ్ టర్నింగ్ ప్రాంతంలో దృశ్యమానం తగ్గిపోవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని వాహనదారులు పేర్కొంటున్నారు. అక్రమ నిర్మాణాల కారణంగా రోడ్డు వెడల్పు తగ్గిపోవడంతో ట్రాఫిక్ జామ్ సమస్య కూడా రోజురోజుకు పెరుగుతోందని కాలనీవాసులువాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు, డిమాండ్ చేస్తున్నారు.






## సాన్వి రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన కార్యక్రమం

- రక్త దానం చేసిన 30 మంది యువకులు

**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:**

ఒక వ్యక్తి ఇచ్చే రక్తం మూడు జీవితాలను కాపాడగలదని రక్తదాన శిబిర ఆర్గనైజర్ ఎల్ మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం మధుసూదన్ రెడ్డి తమ కూతురు సాన్వి రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హైస్కూల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రీమియర్ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 30 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...స్వచ్ఛందంగా యువకులు పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సేవా భావాన్ని పెంపొందించడమే కాకుండా అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడుతుందని వెల్లడించారు.

### ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కోసం

## రూ.37 కోట్లు విడుదల: ఎమ్మెల్యే బండారి

**కాప్రా, రాజముద్ర న్యూస్:**



మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

ఉప్పల్లోని జెడ్పిహెచ్ఎస్, కుషాయిగూడ, కాప్రా ప్రాంతాల్లోని జెడ్పిహెచ్ఎస్, పాఠశాలల అప్గ్రేడేషన్ కోసం రూ.37 కోట్ల రూపాయల నిధులు కేటాయించబడిదన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఈ నిధులతో పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, అవసరమైన మౌలిక వసతులు, ఉన్నత తరగతుల (పీపీ,ఆరు, ఏడు,ఎనిమిది,ఇంటర్ ప్రథమ,ద్వితీయ) తరగతుల ఏర్పాటు చేయబడనున్నాయి. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఈ చర్యలు ఎంతో ఉపయోగపడనున్నాయి. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## గోపాలపురం పాఠశాల అభివృద్ధికి
# మంత్రి పొంగులేటి హామీ

**నిధులు మంజూరు చేస్తామన్న మంత్రి: హర్షం వ్యక్తం చేసిన ఎర్రగడ్డ సర్పంచ్**



**ఖమ్మం, రాజముద్ర న్యూస్**

తిరుమాలయపాలెం మండల కేంద్రం లో శనివారం నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఎర్రగడ్డ గ్రామ సమస్యకు పరిష్కారం లభించింది. గోపాలపురం ప్ర భుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి త క్షణమే నిధులు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

**సర్పంచ్ వినతి:**

ఎర్రగడ్డ గ్రామ సర్పంచ్ మంత్రి పొంగు లేటిని కలిసి వినతిపత్రం అందజేశారు. గోపాలపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాల శిథిలావస్థలో ఉందని, వి ద్యార్థుల సౌకర్యార్థం భవనాన్ని అభివృద్ధి చేయాలని, అందుకు అవసరమైన నిధుల ను తక్షణమే కేటాయించాలని కోరా రు.

**మంత్రి సానుకూల స్పందన:**

సర్పంచ్ వినతిపై మంత్రి పొంగులేటి తక్షణమే స్పందించారు. "విద్యకు మా ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తోంది. గోపా లపురం పాఠశాల రూపురేఖలు మార్చేలా అభివృద్ధి చేస్తాం" అని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు అంగీకారం తెలుపు తూ, తక్షణ చర్యలు తీసుకోవాలని సంబం ధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**సర్పంచ్ కృతజ్ఞతలు**

మంత్రి సానుకూల స్పందనపై ఎర్రగడ్డ సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా దర్బార్ ద్వారా సామాన్యుల సమస్యలను స్వయంగా విని తక్షణమే పరిష్కరిస్తున్న మంత్రి తీరుపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రెండు దశాబ్దాల సేవలకు గుర్తింపు ఎక్కడ?

- 'పని బారెడు... జీతం గోరంత' అంటూ గ్రామదీపికల ఆవేదన
- ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటికి వినతి

**ఖమ్మం, రాజముద్ర న్యూస్**



తిరుమలాయపాలెం మండల గ్రామాల్లో సమైక్య సంఘాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామదీపికలకు రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్నా తగిన గుర్తింపు, గౌరవ వేతనం అందడం లేదని వీఓఏలు ఆవేదన వ్యక్తం చేశారు.

**'ఇక మా బతుకులు ఇంతేనా?'**

"పని మాత్రం బారెడు... జీతం మాత్రం గోరంత... ఇక మా బతుకులు ఇంతేనా?" అంటూ గ్రామదీపికలు తమ మనోవేదనను వెల్లగక్కారు. ప్రభుత్వ కార్యక్రమాలు గ్రామ స్థాయిలో ప్రజలకు చేరేలా కష్టపడుతున్నప్పటికీ తమ సమస్యలను మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఏ ప్రభుత్వం వచ్చినా అవసరానికి మాతో సేవలు చేయించు కోవడమే కానీ, మా అవసరాలు మాత్రం ఎవరికీ కనిపించడం లేదు" అని వాపోయారు.

**ప్రజా ప్రభుత్వంపై ఆశ:**

ప్రజా ప్రభుత్వంలోనైనా తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో ముందుకు వస్తున్నాం" అని వారు తెలిపారు.

**ప్రజా దర్బార్‌లో వినతి:**

ఈ నేపథ్యంలో తిరుమలాయపాలెం మండలంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో వీఓఏల జేఏసీ ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

**ప్రధాన డిమాండ్లు:**

కనీస గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత, పని ఒత్తిడి తగ్గింపు వంటి అంశాలపై ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వీఓఏల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

**మంత్రి స్పందన**

గ్రామదీపికల సమస్యలను మంత్రి పొంగులేటి శ్రద్ధగా విన్నారని, సానుకూలంగా స్పందించారని జేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఓఏల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల, గౌరవ అధ్యక్షురాలు పోలూరి విజయలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల ఉమా, కోశాధికారి పోలిశెట్టి అరుణ, గుంటేటి విజయకుమారి, మేకల కృష్ణవేణి, గోపోజి ఉపేంద్ర, మెట్టు స్వరూపరాణి, నూకల వసంత, కలమ్మ, రాజేశ్వరి, రమణ, మరియమ్మ, బోడ కుసుమ, ఇందిరా, పద్మ, రాంబాయి, ఎం. నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## సంస్కారాల సందడిలో
# మాతృ దినోత్సవం



- మాధాపూర్‌లో ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శనలు
- మనం మొదటిసారి కళ్ళు తెరిచినప్పుడు కనిపించే దైవం 'అమ్మ'
- మనకు నడక నేర్పిన గురువు 'అమ్మ'

**మాదాపూర్, రాజముద్ర న్యూస్ :**

మాధాపూర్‌లోని స్మార్ట్ పర్ల్స్ ప్రీ స్కూల్‌లో ఆదివారం మదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమ్మర్ క్యాంప్ విద్యార్థులతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు నృత్యాలు, పాటలు, వినోదాత్మక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా నిర్వహించిన పాదపూజ కార్యక్రమం తల్లిదండ్రులను భావోద్వేగానికి గురిచేసింది. పిల్లలు తమ తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి ఆశీర్వాదాలు తీసుకోవడం అందరినీ కట్టిపడేసింది. భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలు పిల్లలకు నేర్పించే ప్రయత్నం అభినందనీయమని తల్లిదండ్రులు ప్రశంసించారు. పల్లేరుమూడి సత్యవతి, పల్లేరుమూడి వరలక్ష్మి, అరుణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కులాలకు, ప్రాంతాలకు అతీతంగా
# హిందువులు ఏకమవ్వాలి





- వీరధర్మజ స్వామి
- హిందుత్వం అంటే అందరి శ్రేయస్సుని కోరుకోవడం
- హిందుత్వం ఉంటేనే దేశం నిలబడుతుంది: ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి
- గోపినగర్ లో వైభవంగా హిందూ మహా సమ్మేళనం
- పరిసర కాలనీలు, బస్తీలకు చెందిన 3000 మంది హిందువుల హాజరు
- కాషాయమయమైన బీసీ హాస్టల్ ప్రాంగణం

**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్ :**

భారతదేశంలో ప్రత్యేకంగా హిందూ సమ్మేళనాలు చేసుకోవాల్సిన పరిస్థితికి హిందువులు చేరుకోవడం బాధాకరమని వీరధర్మజ స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. గోపినగర్‌లోని బీసీ హాస్టల్ ప్రాంగణంలో హిందూ మహా సమ్మేళనం వైభవంగా జరిగింది. గోపినగర్, బాపూనగర్, నెహ్రూనగర్, ప్రశాంత్ నగర్, ఆదర్శ్ నగర్, డోయన్స్ కాలనీ, సుదర్శన్ నగర్, భాగ్యలక్ష్మి నగర్, ఆలిండ్ సొసైటీ లకు చెందిన దాదాపు 3,000 మంది హిందువులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించిన స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు కర్చర్ల ఎల్లేష్, మారబోయిన రవి యాదవ్, బిఆర్ఎస్ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చింతకింది రవీందర్ గౌడ్, ఆస్ట్రేలియాలో ఎంపీగా పోటీ చేసిన ప్రముఖ బిల్డర్ నిఖిల్ రెడ్డి, సాయి జ్యోతి కన్స్ట్రక్షన్స్ అధినేత రమణమూర్తి, ప్రచార రథం సమకూర్చిన దొంతి సత్యనారాయణ గౌడ్ లను హిందూ సమ్మేళనం కార్యచరణ కమిటీ ఘనంగా సత్కరించింది. అనంతరం ముఖ్యఅతిథి, సిద్దిపేట జిల్లా వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు విశ్వబ్రహ్మ శ్రీ వీరధర్మజ స్వామి వారు మాట్లాడుతూ.. కులాలకు, ప్రాంతాలకు అతీతంగా హిందువులు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. కుల ప్రాంత వర్గ వర్ణ రాజకీయాల కారణంగా హిందువుల్లో ఐక్యత దెబ్బతింటున్నదని అన్నారు. సమస్య తన వరకు వస్తే తప్ప హిందువుల్లో చైతన్యం రాని పరిస్థితిలు నెలకొన్నాయని అన్నారు. మనదేశంలో ఎన్నో పార్టీలు ఉన్నాయి, హిందువుల కోసం ప్రత్యేకంగా ఒక పార్టీ అంటూ లేదని, అన్ని పార్టీలు కూడా ప్రత్యేక వర్గాల కోసం మోర్చాలు నడిపిస్తున్నాయని చురకలంటించారు. లవ్ జిహాద్ నుండి మన హిందూ యువతులను రక్షించుకోవాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపైనే ఉందని సూచించారు. గోపినగర్‌లోని గోవర్ధనగిరి పై శ్రీరాముని భవ్య మందిర నిర్మాణాన్ని చేపట్టాలని, తన వంతు బాధ్యతగా కోటి రూపాయల విరాళాలను సేకరిస్తానని బస్తీ వాసులకు వారు అభయమిచ్చారు. అనంతరం ముఖ్యవక్త, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధిపతి, టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ పూర్వ కార్యదర్శి ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. హిందుత్వం ఉంటేనే దేశం నిలబడుతుందని అన్నారు. నిరాశ, నిస్పృహలకు లోను కాకుండా అఖండ భారత దిశగా అడుగులు వేయాలని, ఓపికతో పోరాడితే ఏదైనా సాధ్యమని అన్నారు. మహిళా వక్త సీనియర్ జర్నలిస్టు, సీత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు దేవికా రెడ్డి మాట్లాడుతూ.. పసిప్రాయం నుంచే పిల్లలకు సద్బుద్ధులు నేర్పాలని, ఆడపిల్లలకు మన హిందూ సాంప్రదాయం ప్రకారం కట్టు బొట్టు ఉండేటట్టు చూడాలన్నారు. పుట్టినరోజు వేడుకల్లో కేక్ కటింగ్ సంప్రదాయాన్ని నిరోధించాలని సూచించారు. సమ్మేళనంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నాట్య కుసుమ డాన్స్ అకాడమీ గురువు లక్కాకుల సుమలత శిష్య బృందం కూచిపూడి నృత్యంతో.. కేఎల్ఎన్ స్వామి బృందం భగవద్గీత పఠనంతో.. శివ బృందం హనుమాన్ చాలీసా పారాయణంతో సభికులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం కార్యాచరణ కమిటీ గౌరవాధ్యక్షులు గోపీనాథన్ పిల్లై, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాట నరసింహ గౌడ్, బెజగం కేశవులు, సలహాదారులు పూజల ప్రభాకర్, చింతకింది గోవర్ధన్ గౌడ్, రమణీయమ్మ, రాజేశ్వరమ్మ, ప్రతినిధులు రవీందర్ రెడ్డి, రంగా గౌడ్, పుట్ట వినయ్ కుమార్ గౌడ్, నాగేశ్వరరావు, లచ్చుమొల్ల పాండు గౌడ్, గోపాల్ యాదవ్, పవన్ గౌడ్, ప్రభాకర్, జగదీష్, అశోక్, సత్యనారాయణ, నరసింహ, రాజు, నిర్మల్ కుమార్, సుధాకర్, జయశంకర్, పంచాక్షరి, మధుకర్, సుమన్, అంబ చారి, అనిల్ వివిధ పార్టీల నాయకులు బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దోబి కార్మికురాలిని విధుల నుంచి
# తొలగించడం అన్యాయం:

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్ :**

గత 23 సంవత్సరాలుగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో దోబి వృత్తి చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్న దోబి కార్మికురాలు అక్కినపల్లి జానకి ని అకారణంగా విధుల నుంచి తొలగించడంతో ఆమె కుటుంబం రోడ్డున పడిందని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కొత్త కొండ శ్రీలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని ఇందిరా పార్క్ లో విలేకరుల సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మిషనరీ దోబి కాంట్రాక్ట్ ఫారుఖ్,ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రావణ్, ఆర్ఎం జనార్దన్ లు జానకి పై నోటికి వచ్చినట్లు దుర్భాషాలాడుతూ ఆమెను విధుల నుంచి తొలగించడం అన్యాయం అన్నారు. రోగుల దుస్తులు, ఇతర రక్తపు మరకలు ఉన్న వస్త్రాలను ఉతికే జానకిని, ఎందుకు నన్ను తొలగించారని ఆమె అడగడంతో వ్యక్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వారు బూతులు తిడుతున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్, సూపరింటెండెంట్, ఆర్ఎంలు తమకు రాజకీయ అండ ఉందని తమను ఎవరు ఏం చేయలేరని, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకొమ్మని బెదిరింపులకు దిగితున్నారని ఆరోపించారు.తక్షణమే దోబి కార్మికురాలు అక్కినపల్లి జానకి ని విధుల్లోకి తీసుకోవాలని లేదంటే తమ కులస్తులు లక్షల్లో ప్రభుత్వ ఆసుపత్రులను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో దోబి కాంట్రాక్ట్ లను చాకలి కులస్తులకు మాత్రమే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ గీత, మర్రిపల్లి స్వప్న,శ్రావణి,మర్రిపల్లి మల్సూర్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి వద్దకే పోలీస్ సేవలు..
# వారంలో 111 కేసులు నమోదు

- బాధితుల గడప వద్దే ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా పోలీసులు

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్**



బాధితులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా "ఎఫ్ఐఆర్ ఎట్ డోర్ స్టెప్" కార్యక్రమాన్ని సూర్యాపేట జిల్లా పోలీసులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గడిచిన వారం రోజులలో జిల్లాలో 111 కేసులు బాధితుల ఇంటి వద్ద నుంచే నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న ఈ కార్యక్రమం ద్వారా సంఘటనలపై సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత పోలీస్ అధికారులు బాధితుల ఇంటికి లేదా వారికి అనుకూలమైన ప్రదేశానికి చేరుకుని ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. అనంతరం అక్కడికక్కడే కేసులు నమోదు చేసి కేసు పత్రాలను బాధితులకు అందజేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.మహిళలు, బాలలు, వృద్ధులపై దాడులు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, భౌతిక దాడులు,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ ఘటనలు,విద్యాసంస్థల్లో ర్యాగింగ్,బాల్య వివాహాల వంటి సంఘటనల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ప్రజలు డయల్-100 లేదా ఫోన్ ద్వారా సమాచారం అందించి పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే కేసులు నమోదు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు.

# విద్యావారోత్సవాలను విజయవంతం చేయండి

- మండల విద్యాశాఖ అధికారి యన్.రాజేశ్వరరావు

**సత్తుపల్లి, మే 10 :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి యన్. రాజేశ్వరరావు తెలిపారు. ఈనెల 11 నుండి 17వ తేదీ వరకు విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయనవెల్లడించారు. వారోత్సవాల్లో భాగంగా ఈనెల 11న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుంబూరు నందు సమ్మర్ క్యాంపు ప్రారంభించడంతో మొదలుకొని 17 వరకు పాఠశాలల్లో పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడీయల్ క్లాసుల ప్రారంభించడం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించడం, పుస్తక ప్రదర్శనలు చేయుట, సర్పంచ్ లకు విద్యా కార్యక్రమాలపై వర్క్ షాప్ మొదలగు కార్యక్రమాలు నిర్వహించుట జరుగుతాయని తెలిపారు. అన్ని పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచి అందంగా తీర్చిదిద్దాలని కోరారు.ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. 99 రోజులప్రజాపాలనప్రగతిప్రణాళికలో భాగంగా రేపటి నుండి 25వ తేదీ వరకు పి.ఎం.ఎస్.హెచ్.ఆర్. ఐ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుంబూరు నందు మండలంలోని అన్ని పాఠశాలల ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థులకు ఉదయం ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు వేసవి శిబిరం ఏర్పాటు చేయనైనదని తెలిపారు. శిబిరంలో యోగా, ధ్యానం,డ్రాయింగ్,ఇండోర్ గేమ్స్,కంప్యూటర్ విద్య, స్పోకెన్ ఇంగ్లీష్ లాంటి అంశాలను నేర్పడం జరుగుతుందని తెలిపారు. హాజరయ్యే విద్యార్థులకు స్నాక్స్ అందించుట జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఈ క్యాంపుకు పంపించిసద్వినియోగం చేసుకొని వారి పిల్లల మానసికవికాసానికి దోహదపడాలని తెలియజేశారు.

# సాంకేతిక ఆవిష్కరణల సమన్వయం

# 'జాతీయ సాంకేతిక దినోత్సవం'

1998లో పోఖ్రాన్ అణు పరీక్షలను విజయవంతంగా నిర్వహించి, భారత్ సాధించిన చరిత్రాత్మక సాంకేతిక విజయాన్ని పురస్కరించుకుని ఏటా మే 11న జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని (విజ్ఞాన్ టెక్) నిర్వహించుకుంటున్నాం. శాస్త్రీయ ఆవిష్కరణలు, సాంకేతిక పురోగతి పట్ల దేశ అచంచలమైన నిబద్ధతను చాటే సందర్భమిది. అభివృద్ధి దిశగా దేశ పయనానికి బాటలు వేయడంలో శాస్త్ర విజ్ఞానం, సమాజం, పరిశ్రమల నడుమ సమన్వయం ఆవశ్యకతను వెల్లడిస్తోంది.




గత దశాబ్ద కాలంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశ సాంకేతిక వ్యవస్థ మునుపెన్నడూ లేని విధంగా అసాధారణ వృద్ధిని సాధించింది. వేగవంతమైన ఆవిష్కరణలు, విస్తరిస్తున్న డిజిటల్ మౌలిక సదుపాయాలు, అత్యాధునిక రంగాల్లో గణనీయమైన పురోగతి దీనికి నిదర్శనం. ఆత్మనిర్భరతకూ, వైజ్ఞానిక ఆవిష్కరణలను సామాన్యుల జీవితాల్లో సానుకూల మార్పులను తెచ్చేలా తీర్చిదిద్దడానికీ ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. క్వాంటం కమ్యూనికేషన్, అంతరిక్షం, బయోటెక్నాలజీ, కృత్రిమ మేధ, సెమీకండక్టర్లు, పునరుత్పాదక ఇంధనం, వాతావరణ మార్పులను తట్టుకోగల వ్యవస్థల వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లో దేశం విశేష ప్రగతిని కనబరిచింది. వికసిత భారత్ సాధనలో బయో మాన్యుఫాక్చరింగ్ అంశానిది కీలక పాత్ర. జైవిక వ్యవస్థలను ఉపయోగించి విలువైన బయోలాజిక్స్, వ్యాక్సిన్లు, ఇంధనాలు, ఇతర పదార్థాలను ఉత్పత్తి చేయడం ద్వారా సుస్థిర ఆవిష్కరణలు, ఆరోగ్య రంగ పటిష్టత, బలమైన జీవ ఆర్థిక వ్యవస్థలకు ఇది బాటలు వేస్తోంది. చంద్రయాన్–3 మిషన్ విజయంతోపాటు, ఇటీవల కల్పక్కం వద్ద స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'ప్రొటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్' ప్రారంభం వంటి భారత విజయాలు.. వ్యూహాత్మక రంగాల్లో భారత్ పురోగతిని, దీర్ఘకాలిక సాంకేతిక సార్వభౌమత్వం దిశగా దేశ నిబద్ధతను స్పష్టం చేస్తున్నాయి.

కీలకమైన పలు జాతీయ సూచీల్లోనూ ఈ పురోగతి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచ మేధో సంపత్తి సంస్థ విడుదల చేసిన 'అంతర్జాతీయ ఆవిష్కరణల సూచీ'లో భారత్ స్థానం గణనీయంగా మెరుగుపడింది. 2015లో భారత్ 81వ స్థానంలో ఉండగా, 2025 నాటికి 38వ స్థానానికి చేరింది. దేశంలో మంజూరైన పేటెంట్ల సంఖ్య 2014–15లో కేవలం కొన్ని వేలకే పరిమితం కాగా, 2025 నాటికి అది దాదాపు 1.5 లక్షలకు పెరిగింది. దేశ అంకుర సంస్థల వ్యవస్థ కూడా అసాధారణంగా విస్తరించింది. ప్రస్తుతం వివిధ రంగాల్లో 1.5 లక్షలకు పైగా డీపీఐఐటీ గుర్తింపు పొందిన అంకుర సంస్థలున్నాయి. వీటిలో దాదాపు 15 వేల సంస్థలు కృత్రిమ మేధ, రోబోటిక్స్, సంకలిత తయారీ (అడిటివ్ మాన్యుఫాక్చరింగ్) వంటి వర్ధమాన సాంకేతిక రంగాల్లో పనిచేస్తున్నాయి. పునరుత్పాదక ఇంధన సామర్థ్యం విస్తరణలోనూ ఈ మార్పును స్పష్టంగా గమనించవచ్చు. శిలాజేతర వనరుల ద్వారా పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 250 గిగావాట్లకు పైగా పెరగడం, అలాగే గత దశాబ్ద కాలంలో జీవ ఆర్థిక వ్యవస్థ 10 బిలియన్ డాలర్ల నుంచి 195 బిలియన్ డాలర్లకు పెరగడం దేశ ప్రగతికి నిదర్శనం.

గత పదేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన విధానపరమైన సంస్కరణలు ఈ విశేష మార్పులకు చోదకంగా నిలిచాయి. అంకుర సంస్థలూ, ఇంక్యుబేషన్ వ్యవస్థలను వేగంగా విస్తరించడం, అంతరిక్షమూ, అణుశక్తి వంటి వ్యూహాత్మక రంగాల్లో ప్రైవేటు భాగస్వామ్యానికి అవకాశమివ్వడం వంటివి వీటిలో ముఖ్యమైనవి. అలాగే ఏఎన్ఆర్ఎఫ్ వంటి అనుసంధాన వేదికల ఏర్పాటు, బయో ఈ3 (ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, ఉపాధి కోసం బయోటెక్నాలజీ) విధానం, ఇటీవల ప్రారంభించిన రూ. లక్ష కోట్ల 'పరిశోధన అభివృద్ధి – ఆవిష్కరణ' నిధి వంటివి ఈ రంగానికి బలాన్నిచ్చాయి. భారత ఆవిష్కరణ వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా.. శాస్త్రీయ ఫలితాలను సామాజిక, ఆర్థిక ప్రయోజనాలుగా మలచడంపైనా ఈ కార్యక్రమాలు ప్రధానంగా దృష్టి సారించాయి. ప్రయోగశాలల నుంచి మార్కెట్ల దిశగా, ఆలోచనల నుంచి ఆచరణాత్మకత దిశగా నేడు విజ్ఞాన శాస్త్రం పయనిస్తోంది.

క్రియాశీలక విధానాలు, పాతకాలపు నిబంధనల తొలగింపు ద్వారా ప్రభుత్వం భారతీయ ఆవిష్కర్తలకు తగిన ప్రోత్సాహాన్ని అందిస్తోంది. నైతిక విలువలు, సమాన అవకాశాలతో కూడిన వేదికను విజయవంతంగా సృష్టిస్తోంది. ప్రభుత్వం కేవలం నిధులివ్వడానికే పరిమితం కాకుండా, ఆవిష్కరణలను ప్రోత్సహించే ఒక ప్రధాన సాధికార సంస్థగా మారుతోంది. దేశవ్యాప్తంగా పరిశోధన, ఆవిష్కరణలు, వ్యవస్థాపకతకు వ్యూహాత్మక దిశానిర్దేశం చేసే అత్యున్నత సంస్థగా 'అనుసంధాన్ జాతీయ పరిశోధన సంస్థ (ఏఎన్ఆర్ఎఫ్)'ను ప్రభుత్వం నెలకొల్పింది. దేశ ఆర్థిక వ్యవస్థకు విజ్ఞానమే ప్రాతిపదికగా, ప్రపంచ ఆవిష్కరణల్లో దేశాన్ని అగ్రగామిగా నిలపడం దీని లక్ష్యం. దేశీయ మేధో సంపత్తి, నైతిక చట్రాలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో 'విస్తృతమైన సమాజం' కోసం 'ఏకోన్ముఖ ప్రభుత్వ' విధానానికి కట్టుబడి ఉండడం ద్వారా ఈ ప్రస్థానం ముందుకు సాగేలా చూడడం దీని ముఖ్యోద్దేశం.

'విజ్ఞాన్ టెక్' నినాదం ఈ ప్రయాణానికి అద్దం పడుతోంది. ఇందులో శాస్త్ర విజ్ఞానం పునాది అయితే.. సాంకేతికత ఒక సాధనం. ఆవిష్కరణలు దాని ఫలితం. 2026 మే 11న న్యూఢిల్లీలోని బీఆర్ఐసీ – జాతీయ వ్యాధినిరోధక శాస్త్ర సంస్థ (ఎన్ఐఐ)లో నిర్వహించనున్న జాతీయ ప్రదర్శనలో.. భారత ప్రభుత్వంలోని 14 మంత్రిత్వ శాఖలు, విభాగాల ఆధ్వర్యంలో దేశీయ పరిజ్ఞానంతో రూపొందించిన 350కి పైగా డీప్ టెక్ ఆవిష్కరణలను ప్రదర్శించనున్నారు. ఇవి బయోఫార్మా – ఆరోగ్య సాంకేతికతలు, బయోఇండస్ట్రియల్ – పర్యావరణహిత రసాయనాలు, అంతరిక్షం – భూ అంతరిక్ష సాంకేతికతలు, వాతావరణం – వ్యవసాయాహార సాంకేతికతలు, డీప్‌టెక్ పదార్థాలు – అధునాతన ఇంజినీరింగ్ సాంకేతికతలు, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు – ఇంధనం, సముద్రాంతర – వాతావరణపరమైన సాంకేతికతల వంటి కీలక రంగాలకు సంబంధించినవి. వీటిలో చాలా సాంకేతికతలు ఇప్పటికే వాణిజ్యపరంగా అందుబాటులోకి రాగా, మిగిలినవి త్వరలోనే వినియోగంలోకి రానున్నాయి.

విడివిడిగా సాగే పరిశోధనల నుంచి ఒక సమగ్రమైన, వ్యవస్థాగత విధానం దిశగా మళ్లడమే ఈ ఆవిష్కరణలన్నింటిలోని ఉమ్మడి సూత్రం. సాంకేతికతలు ప్రయోగశాలల నుంచి వేగంగా మార్కెట్లలోకి చేరేలా చూడడం కోసం.. అంకుర సంస్థలు, పారిశ్రామిక వర్గాలతో కలిసి ప్రభుత్వ పరిశోధన సంస్థలు సన్నిహితంగా పనిచేస్తున్నాయి.

దేశ సాంకేతిక వృద్ధి తదుపరి దశలో.. పరిశోధనల కార్యక్రమాల రూపకల్పన దశ నుంచే విద్యాసంస్థలు, పరిశ్రమలు, అంకుర సంస్థలు, ప్రభుత్వం మధ్య మరింత బలమైన సమన్వయం అవసరం. పరిశ్రమలు – విద్యాసంస్థల మధ్య బలమైన భాగస్వామ్యం ద్వారా.. దేశ ప్రాధాన్యాలు, మార్కెట్ అవసరాలు, సామాజిక సవాళ్లకు అనుగుణంగా పరిశోధనలను మలచవచ్చు. అదే సమయంలో విప్లవాత్మక ఆవిష్కరణలు, వైజ్ఞానిక ఉన్నతి దిశగా మౌలిక పరిశోధనలను నిరంతరం ప్రోత్సహించాలి. కృత్రిమ మేధ, రోబోటిక్స్, అధునాతన పదార్థాలు, క్వాంటం సాంకేతికతలు, అంతరిక్ష పరిశోధన, వైద్య సాంకేతికత వంటి అత్యాధునిక రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి జాతీయ సంస్థలు, ప్రయోగశాలలు మరింత సమన్వయంతో, వేగంతో పనిచేయాల్సి ఉంటుంది.

శాస్త్ర సాంకేతిక రంగాలు మునుపెన్నడూ లేని వేగంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో.. ప్రభుత్వ నియంత్రణ యంత్రాంగాలు కూడా అందుకు అనుగుణంగా సరళంగా, క్రమబద్ధంగా, ఆవిష్కరణలకు అనుకూలంగా ఉండాలి. కణ, జన్యు చికిత్స, మోనోక్లోనల్ బయోలాజిక్స్, సంయోజక జీవశాస్త్రం, స్వయంప్రతిపత్త వ్యవస్థల వంటి సరికొత్త రంగాల కోసం.. ఆవిష్కరణ, భద్రత, నైతికతలను సమతౌల్యం చేసే వేగవంతమైన, సత్ఫలితాలనిచ్చే నిబంధనలు అవసరం. బాధ్యతాయుతమైన ఆవిష్కరణలను వేగవంతం చేయడంలో నియంత్రిత పరీక్షా వ్యవస్థలు (రెగ్యులేటరీ శాండ్ బాక్సులు) వంటి క్రియాశీల యంత్రాంగాలు ఎంతో దోహదపడతాయి. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోని ప్రాంతీయ ఆవిష్కరణ వ్యవస్థలు, రాష్ట్రాల భాగస్వామ్యం (ఉదాహరణకు బయో ఈ3 సెల్స్) పెరగాలి. ఇది సాంకేతిక అభివృద్ధిని వికేంద్రీకరించడంతో పాటు, క్షేత్రస్థాయి నుంచి సమస్యల పరిష్కారానికి దోహదపడుతుంది. ప్రాంతీయ ప్రాధాన్యాలకు అనుగుణంగా సాంకేతికత అభివృద్ధి సాగేలా చేస్తుంది. తద్వారా శాస్త్ర సాంకేతిక రంగాలు దేశవ్యాప్తంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే శక్తిమంతమైన సాధనాలుగా మారుతాయి.

ఆర్థిక వృద్ధిని పరుగులు తీయించడం, పాలనను మెరుగుపరచడం, ఉత్పాదకతను పెంచడం, సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్సహించడంలో శాస్త్ర సాంకేతిక రంగాల విప్లవాత్మక శక్తి.. వికసిత భారత్‌ను సాకారం చేసుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇండియా సెమీకండక్టర్ మిషన్, జాతీయ క్వాంటం మిషన్ వంటి ప్రభుత్వ కార్యక్రమాలతోపాటు.. బయో మాన్యుఫాక్చరింగ్, కచ్చితమైన జైవిక చికిత్సా శాస్త్రాలు (ప్రిసిషన్ బయోథెరప్యూటిక్స్), వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో కృత్రిమ మేధ ఆధారిత కార్యక్రమాలు... ఇవన్నీ వర్ధమాన సాంకేతికతల్లో ఆవిష్కరణలను పటిష్టం చేయడంపై భారత్ వ్యూహాత్మక దృష్టికి నిదర్శనం. సాంకేతికతల వినియోగదారు స్థాయి నుంచి అంతర్జాతీయ ఆవిష్కరణల కేంద్రంగా భారత్ ఎదుగుతోంది. 2047 దిశగా భారత్ అడుగులు వేస్తున్న తరుణంలో.. ఆర్థిక వృద్ధి, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి, సామాజిక పరివర్తన, సుస్థిర భవితను సాధించడంలో వైజ్ఞానిక, సాంకేతికత, ఆవిష్కరణ రంగాలు మున్ముందు మరింత కీలక పాత్ర పోషించబోతున్నాయి.

**డాక్టర్ జితేంద్ర సింగ్,**
**సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా)**

# ఉద్యోగ భరోసా లేక విలవిల

- **డీపీఎస్సీ అభ్యర్థుల ఎదురుచూపులు.. దారి చూపించాలని ప్రభుత్వానికి ప్రార్థన**
- **ప్రీ-ప్రైమరీ విద్యను ప్రారంభించిన ప్రభుత్వం... ఉపాధ్యాయులను ఎప్పుడు నియమిస్తుంది?**
- **పక్క రాష్ట్రాల్లో శాశ్వత నియామకాలు... తెలంగాణలో మాత్రం నిశ్శబ్దం**
- **కేరళ, పంజాబ్, హర్యానా విధానాలను అమలు చేయాలంటున్న అభ్యర్థులు**
- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి**



**తెలంగాణ బ్యూరో, మే 10 :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రీ–ప్రైమరీ విద్యను బలోపేతం చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం అనేక పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ తరగతులను ప్రారంభించినప్పటికీ ఆ విభాగంలో శాశ్వత ఉపాధ్యాయ నియామకాలపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేకపోవడం డిప్లమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ అభ్యర్థులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. "ఉద్యోగ భరోసా లేక విలవిల" అన్న పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా డిపిఎస్సి అభ్యర్థుల్లో కనిపిస్తోంది. జాతీయ విద్యా విధానం2020 ప్రకారం పునాది విద్యకు ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తప్పనిసరి అని స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒక్క నియామక ప్రక్రియ కూడా ప్రారంభం కాకపోవడం బాధాకరమని అభ్యర్థులు వాపోతున్నారు.

ప్రభుత్వం అధికారికంగా కోర్సును ప్రవేశపెట్టి కళాశాలలకు అనుమతులు ఇచ్చి విద్యార్థులను చేర్పించుకున్న తర్వాత ఇప్పుడు ఉద్యోగాల విషయంలో స్పష్టత ఇవ్వకుండా కాలం గడిపేస్తుండటం వేలాది మంది యువత భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టిందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "కోర్సు చేయమని ప్రభుత్వం ప్రోత్సహించింది... ఇప్పుడు ఉద్యోగాలు ఎక్కడ?" అనే ప్రశ్న ప్రతి అభ్యర్థి నోట వినిపిస్తోంది. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలోస్‌కు ప్రీ–ప్రైమరీ విద్యపై మంచి అభిప్రాయం ఉన్నప్పటికీ కిందిస్థాయి కొందరు అధికారులు మాత్రం అభ్యర్థులను నిరుత్సాహపరిచే విధంగా మాట్లాడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. "ఈ కోర్సు ఎందుకు చేశారు? దీనితో భవిష్యత్తు ఏముంటుంది?" వంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అభ్యర్థులు చెబుతున్నారు. ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిన కోర్సు చదివిన విద్యార్థులను అదే ప్రభుత్వ వ్యవస్థలో కొందరు అధికారులు చిన్నచూపు చూడడం బాధాకరమని వారు అంటున్నారు.జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి మార్గదర్శకాల ప్రకారం ప్రీ–ప్రైమరీ విద్యకు ప్రత్యేక శిక్షణ అవసరమని స్పష్టంగా పేర్కొనబడినప్పటికీ తెలంగాణలో మాత్రం ఆ కోర్సును పూర్తి చేసిన వారికి సరైన అవకాశాలు కల్పించకపోవడం అన్యాయమని అభ్యర్థులు పేర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో డిఎల్ఎడ్, డిపిఎస్సి కోర్సులకు ఒకే ప్రవేశ పరీక్ష నిర్వహించినప్పటికీ ఉద్యోగ అవకాశాల విషయంలో మాత్రం డిపిఎస్సి అభ్యర్థులకు ఎటువంటి భరోసా లేకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందని వారు చెబుతున్నారు. డిఎల్ఎడ్ అభ్యర్థులకు ఉపాధ్యాయ నియామకాలలో అవకాశాలు ఉండగా, డిపిఎస్సి అభ్యర్థుల విషయంలో ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం వల్ల వేలాది మంది యువత తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు. కోర్సు ప్రారంభమై ఎన్నో సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ నియామకాలపై ఎటువంటి ప్రకటన లేకపోవడంతో "మా కోర్సు విలువ ఏమిటి?" అని అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు. అదే సమయంలో కొందరు అధికారులు ఎన్‌సిటిఈ మార్గదర్శకాల ప్రకారం "డిపిఎస్సి అభ్యర్థులకు టెట్ పరీక్షకు అర్హత లేదు" అని చెబుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రీ–ప్రైమరీ ఉపాధ్యాయ నియామకాల కోసం ప్రత్యేక అర్హత పరీక్ష నిర్వహించి శాశ్వత నియామకాలు చేపట్టవచ్చని అభ్యర్థులు సూచిస్తున్నారు. పునాది విద్యకు ప్రత్యేక శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రత్యేక పరీక్ష నిర్వహించడం ద్వారా అర్హులైన వారికి న్యాయం చేయవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సొంతింటి కల సాకారం



**సుజాతనగర్, మే 10 :**

మండలంలోని గరీబ్ పేట పంచాయతీలో నూతనంగా నిర్మాణమైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆదివారం టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొని, ప్రారంభించినారు లబ్ధిదారులు కట్టబోయిన రజిత – సతీష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి వారితో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతు పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా స్థిరమైన నివాసం కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, సీఎం రేవంత్ రెడ్డి, గృహనిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ల సహకారంతో ప్రతీ అర్హత కలిగిన పేద కుటుంబానికి ఇల్లు ఇప్పించేలా కృషి చేస్తానని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, గరీబ్ పేట సర్పంచ్ కూసం దివ్యతేజ,ఉప సర్పంచ్ రెడ్డిబోయిన వెంకన్న,మాజీ ఎంపీటీసీ కసనబోయిన భద్రం, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ కరీంపాషా,ఓబీసీ మండల అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్,విద్యాకమిటీ చైర్మన్ కట్టెబోయిన లింగమల్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొమ్మనబోయిన సైదులు, తిరుపతి యాదవ్ యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోతు కోటేష్, సాయిచంద్ , నాయకులు పాల్గొన్నారు




## ‘ఆదర్శకుటుంబం - హౌస్ నెం.47’పై భారీ ఆసక్తి

**హైదరాబాద్, మే 10 :** విక్టరీ వెంకటేశ్ హీరోగా దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం ‘ఆదర్శకుటుంబం - హౌస్ నెం.47’పై సినీ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ‘ఏకే 47’ అనే వర్కింగ్ టైటిల్‌తో చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమా గురించి రోజుకో ఆసక్తికర విషయం బయటకు వస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో వెంకటేశ్ పాత్ర చాలా ప్రత్యేకంగా ఉండబోతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో ఆయన ‘రా ఏజెంట్’ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. అయితే ఇది సాధారణ స్పై థ్రిల్లర్ తరహాలో కాకుండా, పాత్రకు ప్రత్యేకమైన లోపాన్ని జోడిస్తూ దర్శకుడు త్రివిక్రమ్ కథను డిజైన్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. వెంకటేశ్ పాత్రకు దృష్టి లోపం ఉంటుందని, అలాంటి పరిస్థితుల్లో కూడా రా ఏజెంట్‌గా ఆయన మిషన్లను ఎలా పూర్తి చేశాడు, ప్రమాదకర ఛేజ్‌లను ఎలా ఎదుర్కొన్నాడు అనే అంశాలను ఉత్కంఠభరితంగా చూపించనున్నట్లు తెలుస్తోంది. యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, వినోదాన్ని మేళవిస్తూ త్రివిక్రమ్ తనదైన శైలిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఫ్యామిలీ డ్రామాతో పాటు స్టైలిష్ స్పై యాక్షన్ అంశాలు కూడా ఉండటంతో సినిమా స్థాయి మరింత పెరిగినట్లు సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ కీలక పాత్రలో కనిపించనున్నాడు. ‘మీర్జాపూర్’ వెబ్ సిరీస్ ద్వారా గుర్తింపు పొందిన ఆయన ఈ సినిమాలో తీవ్రవాదిగా నటిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కథలో కీలక మలుపులకు ఆయన పాత్ర కారణమవుతుందని సమాచారం. హీరోయిన్‌గా శ్రీనిధి శెట్టి నటిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ హారికా అండ్ హాసిని క్రియేషన్స్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. నిర్మాణ విలువల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా భారీ స్థాయిలో సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. వెంకటేశ్ - త్రివిక్రమ్ కాంబినేషన్‌కు ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆదరణ ఉంది. గతంలో త్రివిక్రమ్ రచయితగా పనిచేసిన ‘నువ్వు నాకు నచ్చావ్’, ‘మల్లీశ్వరి’ చిత్రాలు వెంకటేశ్ కెరీర్‌లో క్లాసిక్ హిట్లుగా నిలిచాయి. ముఖ్యంగా ఆ చిత్రాల్లో కనిపించిన వినోదం, కుటుంబ భావోద్వేగాలు ఇప్పటికీ ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. ఎన్నో సంవత్సరాల తర్వాత వీరిద్దరూ కలిసి పనిచేస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ హైప్ నెలకొంది. ప్రస్తుతం షూటింగ్ వేగంగా సాగుతుండగా, ఈ చిత్రాన్ని దసరా కానుకగా విడుదల చేయాలని చిత్రబృందం యోచిస్తున్నట్లు సమాచారం.




## ‘దృశ్యం 3’ ట్రైలర్‌కు భారీ స్పందన

**కొచ్చి, మే 10 :** భారతీయ సినీ పరిశ్రమలో సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ‘దృశ్యం’ ఫ్రాంచైజీ నుంచి వస్తున్న మూడో భాగం ‘దృశ్యం 3’పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన రెండు భాగాలు ఉత్కంఠభరిత కథనం, అనూహ్య ట్విస్టులతో విశేష ఆదరణ పొందగా, ఇప్పుడు మూడో భాగం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. శనివారం విడుదలైన ‘దృశ్యం 3’ ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. “గతం ఎప్పటికీ నిశ్శబ్దంగా ఉండదు.. అది సరైన సమయం కోసం ఎదురుచూస్తుంది” అనే డైలాగ్‌తో ప్రారంభమైన ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. జార్జ్ కుట్టి పాత్రలో మోహన్ లాల్ మరోసారి తన అద్భుత నటనతో మెప్పించారు. ఈసారి కథ మరింత డార్క్, ఇంటెన్స్‌గా ఉండబోతున్నట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. గత భాగాల్లో పోలీసుల దర్యాప్తు ప్రధానంగా సాగగా, ఈసారి మీడియా ఇన్వెస్టిగేషన్ కీలక పాత్ర పోషించనుంది. వరుణ్ ప్రభాకర్ కేసు వెనుక నిజాలను బయటపెట్టేందుకు ఇద్దరు యువ జర్నలిస్టులు రంగంలోకి దిగడం కథలో కొత్త మలుపును తీసుకొచ్చింది. జార్జ్ కుట్టి కుటుంబంపై మళ్లీ అనుమానాలు కమ్ముకుంటుండగా, మీడియా విచారణతో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారినట్లు ట్రైలర్‌లో చూపించారు. కుటుంబాన్ని రక్షించేందుకు జార్జ్ కుట్టి మరోసారి సాహసోపేత నిర్ణయాలు తీసుకునేలా కథ సాగనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో మీనా, ఎస్తర్ అనీల్, అన్సిబ హసన్, ఆశా శరత్, సిద్ధార్థ్ తదితరులు తమ పాత పాత్రల్లోనే కనిపించనున్నారు. వీణా నందకుమార్ కీలక పాత్రలో నటిస్తుండగా, మురళీ గోపి, గణేష్ కుమార్, శాంతి మాయాదేవి కూడా కథలో ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. సాంకేతికంగా కూడా సినిమా మరింత బలంగా కనిపిస్తోంది. సతీష్ కురుప్ సినిమాటోగ్రఫీ, వినాయక్ వి.ఎస్ ఎడిటింగ్, అనిల్ జాన్సన్ సంగీతం ట్రైలర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచుతోంది. మోహన్ లాల్ పుట్టినరోజు సందర్భంగా మే 21న ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో విడుదల చేయాలని చిత్రబృందం యోచిస్తోంది. ఇదే సమయంలో అజయ్ దేవగణ్ హీరోగా రూపొందుతున్న హిందీ వెర్షన్‌ను అక్టోబర్ 2న విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు బాలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ట్రైలర్‌కు వస్తున్న స్పందన చూస్తుంటే ‘దృశ్యం 3’ మరోసారి భారతీయ సినీ ప్రేక్షకులను థ్రిల్ చేయడం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## ‘పెద్ది’ టికెట్ ధరలపై సోషల్ మీడియాలో చర్చ



**హైదరాబాద్, మే 10 :** రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కిస్తున్న భారీ చిత్రం ‘పెద్ది’ విడుదలకు ముందే భారీ హైప్‌ను సొంతం చేసుకుంది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా అమెరికాలో మాత్రం జూన్ 3 నుంచే ప్రీమియర్స్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఓవర్సీస్ మార్కెట్‌లో ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ రికార్డు స్థాయిలో కొనసాగుతున్నాయి. నార్త్ అమెరికాలో బుకింగ్స్ ప్రారంభమైన కొన్ని గంటల్లోనే లక్ష డాలర్లకు పైగా ప్రీసేల్స్ నమోదైనట్లు చిత్రబృందం వెల్లడించింది. 5000కు పైగా టికెట్లు అమ్ముడైనట్లు తెలిపింది. అయితే ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన టికెట్ ధరలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. అమెరికాలో కొన్ని థియేటర్లలో ఒక్క టికెట్ ధర ట్యాక్స్‌తో కలిపి 40 నుంచి 42 డాలర్ల వరకు ఉండటంపై నెటిజన్లు చర్చిస్తున్నారు. ఈ విషయంపై ఓ తెలుగు సినీ అభిమాని సోషల్ మీడియాలో వీడియో విడుదల చేస్తూ అసంతృప్తి వ్యక్తం చేశాడు. “ఇది ‘ఆర్‌ఆర్‌ఆర్’నా? ‘బాహుబలి’నా? అంత భారీ స్థాయి సినిమా కాకపోయినా టికెట్ ధరలు మాత్రం మాగ్నమ్ ఓపస్ రేంజ్‌లో ఉన్నాయి” అంటూ ప్రశ్నించాడు. పెద్ద హిందీ చిత్రాలకే సాధారణంగా 15 నుంచి 20 డాలర్ల మధ్య టికెట్ ధరలు ఉంటాయని, కానీ ‘పెద్ది’ కోసం 38 డాలర్లకు పైగా ట్యాక్స్ చెల్లించాల్సి రావడం సాధారణ ప్రేక్షకుడిపై భారం అవుతుందని అభిప్రాయపడ్డాడు. సినిమా బాగుంటుందనే నమ్మకం ఉన్నప్పటికీ, ఈ స్థాయి ధరలు ఎందుకని ప్రశ్నించాడు.ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై స్పందించిన ఓవర్సీస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ.. సాధారణ 2డీ టికెట్ ధరలు 20 నుంచి 25 డాలర్ల మధ్య ఉంటాయని తెలిపింది. అయితే పీఎల్‌ఎఫ్, డీ-బాక్స్ వంటి ప్రత్యేక ఫార్మాట్ల కారణంగా అదనంగా 5 నుంచి 10 డాలర్ల వరకు ధర పెరిగే అవకాశం ఉంటుందని వివరించింది. అలాగే రాష్ట్రాలవారీగా ట్యాక్స్‌లు, ఆన్‌లైన్ బుకింగ్ ఛార్జీలు కూడా మారుతాయని పేర్కొంది. అధికారిక సమాచారం ప్రకారం జూన్ 3న జరిగే తెలుగు ప్రీమియర్స్‌కు సాధారణ 2డీ టికెట్ ధరలను 25/20 డాలర్లుగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. భారీ బడ్జెట్ యాక్షన్ సినిమాలకు కూడా ఇంత స్థాయిలో టికెట్ ధరలు పెట్టని సమయంలో ‘పెద్ది’ ధరలు ఎక్కువగా ఉండటంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. మరోవైపు అభిమానులు మాత్రం భారీ హైప్ ఉన్న సినిమాలకు ఓపెనింగ్ డేలో ఇలాంటి క్రేజ్ సహజమేనని సమర్థిస్తున్నారు.



## బ్యాంకాక్‌కు మకాం మార్చిన అవికా గోర్

**ముంబై, మే 10 :** తెలుగు ప్రేక్షకులకు ‘చిన్నారి పెళ్లికూతురు’ సీరియల్ ద్వారా ఎంతో చేరువైన నటి అవికా గోర్ తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. టెలివిజన్ రంగంలో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఆ తర్వాత తెలుగు చిత్రాల్లో హీరోయిన్‌గా కూడా మంచి అవకాశాలు దక్కించుకుంది. అయితే ఇటీవల ఆమె నటించిన సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాలు సాధించకపోవడంతో కెరీర్‌లో కొత్త మార్గాల కోసం ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అవికా గోర్ తన నివాసాన్ని భారతదేశం నుంచి థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌కు మార్చుకున్నట్లు సమాచారం. వ్యక్తిగతంగా ఎదగడంతో పాటు అంతర్జాతీయ అవకాశాలను అందిపుచ్చుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వెల్లడించింది. బ్యాంకాక్ నగరం తనకు ఎంతో ఇష్టమని, అక్కడి జీవనశైలి, ప్రశాంతమైన వాతావరణం తనను బాగా ఆకట్టుకున్నాయని అవికా తెలిపింది. కొత్త సంస్కృతి, స్వేచ్ఛాయుత జీవనం తనలోని సృజనాత్మకతను మరింత పెంచుతాయని ఆమె అభిప్రాయపడింది. అయితే భారతీయ చిత్ర పరిశ్రమకు తాను దూరం కావడం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం కొన్ని బాలీవుడ్ ప్రాజెక్టులు తన చేతిలో ఉన్నాయని, షూటింగ్‌ల కోసం భారత్‌కు వచ్చి పనులు పూర్తి చేసుకుని తిరిగి బ్యాంకాక్‌కు వెళ్తానని పేర్కొంది. డిజిటల్ యుగంలో దూరాలు పెద్ద సమస్య కాదని, ఎక్కడి నుంచైనా కథా చర్చల్లో పాల్గొనవచ్చని చెప్పింది. నటిగానే కాకుండా నిర్మాతగా కూడా గుర్తింపు సంపాదించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు అవికా వెల్లడించింది. థాయ్‌లాండ్‌లో నివసించడం ద్వారా అక్కడి చిత్ర పరిశ్రమతో పాటు అంతర్జాతీయ నిర్మాణ సంస్థలతో పరిచయాలు పెంచుకోవడం సులభమవుతుందని ఆమె భావిస్తోంది. భవిష్యత్తులో భారతీయ, థాయ్ చిత్ర పరిశ్రమల మధ్య కొత్త తరహా భాగస్వామ్యాలను తీసుకురావాలనే ఆలోచన కూడా ఆమెకు ఉన్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే థాయ్ భాషా చిత్రాల్లో నటించే అవకాశాలను కూడా ఆమె పరిశీలిస్తున్నట్లు సమాచారం. భారతీయ సినిమాల్లో కొనసాగుతూనే ఆసియా మార్కెట్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించాలని అవికా గోర్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

Printed, Published and Owned by **RAVU RAJITHA,** Printed at **KAKATHIYA PRINTERS,** LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS,**
Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684,** Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com